AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
ఆదివారం 27, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 సంచిక : 183 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

# విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం




- యువత రాజకీయాల్లోకి రావాలి
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం తదితరులు

విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు.



## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్షించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్

వార్త 2లో



## దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

- 16 నెలల కాంగ్రెస్ పాలనలో రాచి రంపాన పెట్టారు
- ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్

వార్త 2లో

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు.

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

- తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

2లో



## బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

- తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య

బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు.

వార్త 4లో





వార్త 2లో

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

ఎదురు కాల్పుల్లో 28మంది మావోల హతం?

## పోస్టర్ల తొలగింపు సాధారణ ప్రక్రియ: రంగనాథ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఆదివారం వరంగల్ లో బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో.. ఆ సభకు సంబంధించిన పోస్టర్లను హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో పోస్టర్లు ఏర్పాటు చేశారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో పోస్టర్లను హైడ్రా సిబ్బంది కొంతమంది తొలగించారు. బిఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్లను తొలగిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైదరాబాద్‌లో పోస్టర్ల తొలగింపు సాధారణంగా జరిగే ప్రక్రియలో భాగమేనన్నారు. పోస్టర్ల తొలగింపు ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేస్తామని ఆయన చెప్పారు.





వార్త 4లో

## శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా

మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ
డిజిపిని కలిసి చర్చించిన
ఎంపి రఘునందన్

# దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

**16 నెలల కాంగ్రెస్ పాలనలో రాచి రంపాన పెట్టారు**

**ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ-ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు- పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు.

# సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

**తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్ధం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

**ఎదురు కాల్పుల్లో 28మంది మావోల హతం?**

**ములుగు,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని ప్రచారం సాగుతోంది. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది.

# విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం

**యువత రాజకీయాల్లోకి రావాలి**

**అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది**

**భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్**



**రాహుల్‌కు ఘనంగా స్వాగతం**





**పలికిన సిఎం తదితరులు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు- వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. 'ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు.

# అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

**రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ**

**నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం**

**పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు**

**భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.



# పహల్గాం మారణ హోమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## మతోన్మాదాన్ని వ్యతిరేకించండి...

## లౌకిక వాదాన్ని బలపర్చండి

## టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ

**హుజూర్ నగర్ అక్షిత రూరల్**

జమ్ము కాశ్మీర్ పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన నరమేధాన్ని టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోని టీజేఏ జిల్లా కార్యాలయంలో శనివారం తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ...జమ్మూ కశ్మీర్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ కొనసాగిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు. సుందరమైన పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదుల ఉన్మాదపు చర్యను తీవ్రంగా ఖండించారు.అనంతరం టీజేఏ జిల్లా కమిటీ సభ్యులు నవాబ్ జాని మాట్లాడుతూ... భూతల స్వర్గం కశ్మీర్ లోయ అందాన్ని చూడటానికి వచ్చి విషాదాన్ని ఎదుర్కొన్న పర్యాటక బాధితుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భారత ఇంటెలిజెన్స్ బ్యూరో మరియు కాశ్మీర్ పోలీస్ నిఘా వర్గాల వైఫల్యం భద్రతా లోపాలను ఎత్తి చూపుతోందని దేశంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భారత భూ భాగంలోకి చొరబడే ముష్కరుపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా కమిటీ సభ్యులు నందిగామ నాగేంద్ర కుమార్, కొత్తపల్లి మధు సూధన్ పాల్గొన్నారు.




## ఏదులాపురం టిఎన్జీవోస్ ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీని సందర్శించిన టిజిజెఏసి రాష్ట్ర నాయకులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

టిజిజెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్ టిజిజెఏసి సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ఏదులాపురం హౌసింగ్ సొసైటీని



సందర్శించి సొసైటీలో ఉన్న చర్చ్ రాములు వారి గుడి మరియు మసీదును సందర్శించారు.అనంతరం ఏలూరు శ్రీనివాసరావు హౌసింగ్ సొసైటీలో భవిష్యత్ లో ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులపై సమీక్షించి అదేవిధంగా ప్రస్తుతం అక్కడ ఉన్న లోటుపాట్లను గుర్తించారు. గుర్తించిన సమస్యలను మారం జగదీశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా టీజీఈ జేఏసీ తరుపున ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించి పెండింగ్ సమస్యలు అన్నీ పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు కొణిదెన శ్రీనివాసరావు అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ రాష్ట్ర భాద్యులు జైపాల్ వైస్ ప్రెసిడెంట్ కరణ్ సింగ్ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్ ఏలూరి కోణార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ హెచ్ డబ్ల్యు ఓ ఫోరమ్ అధ్యక్షులు రుక్మారావు మధిర తాలూకా యూనిట్ అధ్యక్షులు గుర్రం శ్రీను మరియు కాలనీ వాసులు గంగవరపు పాల్గొన్నారు.

# వరంగల్, ఎల్కతుర్తి లో 27న జరుగబోయే బీ,ఆర్,ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు పూర్తి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సర్వం సిద్ధం.1,213 ఎకరాల్లో రజతోత్సవ సభ ఏర్పాట్లు ,154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం,500 మంది కూర్చునేలా ప్రధాన వేదిక,1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు ,10 లక్షల వాటర్ బాటిళ్లు16 లక్షల మజ్జిగ ప్యాకెట్లువివిధ రూట్లలో 6 అంబులెన్స్‌లు, పరిసరాల్లో 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగు దొడ్లు,పార్కింగ్ నిర్వహణకు 2,000 మంది వాలంటీర్లు.లక్షలాదిగా తరలివచ్చే జనానికి, అందుకు తగ్గట్టుగానే తాత్కాలిక వసతి సౌకర్యాలు సిద్ధమయ్యాయి. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన 1,213 ఎకరాల్లో రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ పార్టీ ఘనంగా ఏర్పాట్లు చేసింది. మహాసభ ప్రాంగణాన్ని 154 ఎకరాల్లో సిద్ధం చేసింది. 500 మంది కూర్చునేలా గులాబీ రంగులతో వేదికను తీర్చిదిద్దారు. వేదిక పక్కనే కళాకారుల ఆట-పాట కోసం ప్రత్యేకంగా మరో స్టేజ్ ను ఏర్పాటుచేశారు. ఇక ఎల్కతుర్తికి వచ్చే అన్ని రోడ్డు మార్గాల్లో చెత్తను, ముళ్ళచెట్లను తొలగించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ప్రతి రోడ్డుకు ఇరువైపులా మొరం పోసి చదును చేశారు..సభకోసం రాష్ట్రంలోని నలుమూలల నుంచి దాదాపు 50 వేల వాహనాల వస్తాయని అంచనా వేస్తున్నారు. పార్కింగ్ కోసం 1,059 ఎకరాలను కేటాయించారు. వీఐపీ వాహనాల కోసం సభావేదిక ఎడమ భాగం, వెనుక భాగంలో పార్కింగ్‌ను ఏర్పాటుచేశారు. సభకు వచ్చే ప్రజల కోసం లక్షకు పైగా కుర్చీలను ఏర్పాటు వేశారు. మహిళల కోసం ప్రత్యేక కుర్చీలు వేసి బారికేడ్లు పెట్టారు. లైట్లు, ఎల్ఈడీల కోసం 200 భారీ జనరేటర్లను ఏర్పాటుచేశారు. కేసీఆర్ అందరికీ స్పష్టంగా కనిపించేలా 20/50 సైజుతో కూడిన 23 ఎల్ఈడీ భారీ స్క్రీన్లు, భారీ సౌండ్ సిస్టంను చుట్టుపక్కల ఏర్పాటుచేశారు.

# మామూళ్లు ఇచ్చి మట్టినీ తోడుతున్న తోడేళ్లు

- ఎవ్వడడ్డొచ్చిఆపిన అక్కడే సమాధి చేస్తాం..
- రైతుల ముసుగేసుకున్న రాబందులు..వాళ్ళు
- ప్రభుత్వ యంత్రాంగం మౌనం ఎలా...?
- పట్టుకుంటే ప్రభుత్వానికి బోలెడు ఆదాయం.

**అక్షిత ప్రతినిధి నిజామాబాద్:**

నిజామాబాద్ జిల్లా నందిపేట్, డొంకేశ్వర్, మండలాల పరిధిలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, ప్రాంతం ఎండాకాలం నీరు తగ్గిపోవడంతో తగ్గిన ప్రాంతమంతా ఎడారిగా మారింది దాని వైపు మట్టి వ్యాపారుల కన్ను పడింది.ఎలాగైతేనేమి మట్టి దందా చేసేద్దాం రైతుల ముసుగులో రాబందుల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని వందలకొద్ది టిప్పర్లతో వందలకొద్దీ జెసిబి లతో మట్టి తోవడానికి సిద్ధం చేశారు. గత వారం నుండి ప్రాజెక్ట్ నుండి మట్టి దందా రైతుల పేరుతో ప్రారంభించారు. రైతులకు ఒక రకంగా మేలే జరుగుతున్నప్పటికీ అది కాస్త వ్యాపారంగా మార్చి కోట్లలో సంపాదిస్తున్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వ అధికారులు మౌనంగా ఉండడం ఏంటని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధాన రోడ్ల వెంబడి భారీ వాహనాలు మట్టిని అధిక లోడుతో నింపుకొనివెళ్తుంటే ప్రక్కన వెళ్లే వారిపై ఆ మట్టి పిల్లలు పడి గాయాలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అధిక లోడుతో వెళ్తున్న టైంలో పక్కనుండి వెళ్లే వాహనాలపై మట్టి పిల్లలు పడి వాహనాలు చెడిపోయిన సందర్భం ఉంది రోడ్ల వెంబడి వెళ్లాలంటేనే గ్రామాలలో భయపడుతున్నారు. వేసవి సెలవులు ఉండడంతో పిల్లలు రోడ్లపైకి వచ్చి ఆడుకునే పరిస్థితిలు ఉన్నందున ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఎంతైనా ఉంది. అనుభవం లేని డ్రైవర్లు. సరైన పేపర్లు లేని వాహనాలు ఇన్సూరెన్స్ లేని భారీ వాహనాలు రావడంతో గ్రామాలలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు వందల సంఖ్యలో టిప్పర్లు ఒకేసారి వెళ్లేటప్పుడు దుమ్ము ధూళి రావడంతో ఇళ్లల్లోకి ఆ దుమ్ము చేరి వస్తువుల మీద పడడం మనిషికి మనిషి కనబడకపోవడం దాని ద్వారా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎంతైనా ఉంది కనుక ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు పంచ గూడ ప్రాంతంలో శ్రీరామ్ సాగర్ ఆయకట్టు ప్రాంతంలో మట్టి తవ్వకాలను నిలిపివేయాలని స్థానికులు కోరుతున్నారు.



### - ప్రభుత్వమే టెండర్లు వేసి మట్టిని రైతులకు ఇవ్వాలి

ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం సమకూరే అరుదైన అవకాశం ఏదైతే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నిర్మనుషంగా మారిన ప్రాంతమంతా ప్రభుత్వమే ఒక ఆలోచన చేసి ఒక ప్రాంతాన్ని గుర్తించి టెండర్ ద్వారా నైనా లేక బ్రిడ్జి వద్ద ప్రభుత్వ అధికారిని నియమించి చాలన్ రూపంలో ప్రభుత్వమే ఒక ధర నిర్ణయించి టిప్పర్ కు ఇంత లారీకి ఇంత అలా చేసి రైతులకు తక్కువ ధరలోనే మట్టిని అందించే ప్రయత్నం చేయాలి అలా చేస్తే అటు రైతులు సంతోషిస్తారు. ఇటు ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తుంది గనుక దీనిపై ప్రజాప్రతినిధులు ఆలోచించాలి ఆదాయం వనరులను అడ్డంగా దోచుకుంటున్న అడ్డు చెప్పకపోవడంతో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుంది, ప్రకృతి ఇచ్చే ఆదాయం ప్రభుత్వానికి చెందాలి గాని ఎవరు పడితే వారు దోచుకోవడానికి కాదని. నలుగురు ఐదుగురు ముఠాగా ఏర్పడి జెసిబిలను టిప్పర్లను కిరాయికి తెచ్చి గ్రామ వీడీసీలలో మట్టి కోసం టెండర్లు పట్టుకొని మట్టి దందా ను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం చేయవలసిన మట్టి టెండర్ ప్రక్రియ విడీసీలు చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో అని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుంటేనే అది ఒక దారిలోకి వస్తుంది లేదంటే అంతే సుమ!




# ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ కోరారు. శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ వేడుకలకు తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారని చెప్పారు తెలంగాణ రాష్ట్రం కోసం వీరోచితంగా పోరాడి తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తెలంగాణ సాధించిన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హాయంలో ప్రజలందరికీ అనుకూలంగా సంక్షేమ పథకాలను అమలు చేశారని ఆయన చెప్పారు రైతు బంధు రైతు బీమా కేసీఆర్ కిట్టు కళ్యాణ లక్ష్మి దళిత బంధు ఉచిత విద్యుత్తు. ఆసరా పింఛన్లు లాంటి ఎన్నో పథకాలను అమలు చేశారని అని చెప్పారు. రేపు జరగబోయే వరంగల్ సభకు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గంలో వేలాదిమందిగా తరలి వెళ్తున్నామని అని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగే పాక రవి, బుషి పాక ఉదయ్, పల్లీల రంజిత్ , భూక్య విజయ్ కుమార్, పానుగంటి భాస్కర్, కందుకూరి రాకేష్, కడియం శ్రీకాంత్, కడియం రమేష్ బోండ్ల నవీన్, కడియం అనిల్, చింత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రెండో దఫా లబ్ధి దారుల గుర్తించే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.శనివారం వరంగల్ నగరం, బల్దియా పరిధి 18 డివిజన్ క్రిస్టియన్ కాలనీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. రెండో దఫా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అర్హులేనా కదా అన్న విషయాన్ని భౌతికంగా పరిశీలించి, డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని కలెక్టర్ పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు సమర్ధంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధల మేరకు అర్హుల గుర్తింపు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతి, కార్పొరేటర్ వస్కుల బాబు, ప్రత్యేక అధికారి రమేష్, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో ఘనంగా మమత వైద్య దంత నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే

## -హాజరైన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మమత వైద్య దంత నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే మమత క్యాంపస్ నందు జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాళోజి నారాయణరావు వైద్య యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ పీవీ నందకుమార్ రెడ్డి పువ్వాడ నాగేశ్వరరావు హాజరయ్యారు.మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ మమత వైద్య సంస్థలు స్థాపించి ఎంతో మందిని డాక్టర్లను చేయడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు.గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.వైస్ ఛాన్సులర్ పీవీ నంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో మమత సంస్థలు నెలకొల్పి




ఎంతో మంది వైద్య విద్యార్థులను అందింస్తునందుకు అభినందనలు తెలిపారు.పువ్వాడ ఉదయ్ కుమార్ జయశ్రీ కుమారుడు నరేన్ రాజ్ గ్రాడ్యుయేట్ పట్టా అందుకున్నారు.ఈ గ్రాడ్యుయేషన్ డే లో 360 మంది వైద్య విద్యార్థులు 190 మంది దంత విద్యార్థులు 100 మంది నర్సింగ్ విద్యార్థులు గ్రాడ్యుయేట్ పట్టాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ డైరెక్టర్లు పువ్వాడ నయన్ రాజ్ నరేన్ రాజ్ ప్రిన్సిపాల్స్ అనురాధ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, బిజెపి నాయకులు సుప్రీంకోర్టు మీద విషపూరిత దాడిని ప్రారంభించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అంగీకారం తెలుపకుండా అడ్డుపడుతూ తమిళనాడు గవర్నర్ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన పోకడల గురించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ దాడులు మొదలయ్యాయి. ఆ తర్వాత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) నాయకత్వంలోని ధర్మాసనం వక్ఫ్ చట్టానికి సంబంధించి తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఉపరాష్ట్రపతి ధన్కర్%ొ%న్యాయమూర్తులు 'ఎలాంటి జవాబుదారీతనం లేని', 'సూపర్ పార్లమెంటు'గా తయారయ్యారని ఆరోపించారు. 'వారికి ఈ దేశపు చట్టాలు వర్తించవని' వాక్రుచ్చారు. అంతేగాక సంపూర్ణ న్యాయం జరిపించేం దుకుగాను కోర్టుకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న 142 అధికరణం 'ప్రజాస్వామిక శక్తులపై అణు క్షిపణి' లాగా తయారయ్యిందని కూడా సెలవిచ్చారు. బిజెపి ఎంపి నిశికాంత్ దుబే మరింత పైత్య ప్రకోపంతో సిజెఐ సంజీవ్ ఖన్నా లక్ష్యంగా దాడి చేశారు. ఆయనే "దేశంలో అన్ని అంతర్యుద్ధాలకు" కారకుడు అవుతున్నారని దాడి చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేసేటట్లయితే పార్లమెంటును మూసుకోవాలని కూడా ఆ ఎంపి మాట్లాడారు. న్యాయ వ్యవస్థ, పార్లమెంటు తనకు లోబడి వుండాలని ధన్కర్, ఆయన బృందం కోరుకుంటోంది. ఇది రాజ్యాంగ నిర్దేశాలకు వ్యతిరేకమైన విషయం. చట్టసభలు రూపొందించిన శాసనాలను సమీక్షించేందుకు, అవి రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా లేదా అని సమీక్షించేందుకు సుప్రీంకోర్టుకు అధికారం ఉంది. రాజ్యాంగ సవరణలు కూడా దాని 'మౌలిక స్వభావం' పరిధిలో వున్నాయా

# సుప్రీంకోర్టు జోలికి రాకండి!



అని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చు.

### అసలు కారణం

బిజెపి, పక్షపాతంతో దానికి వంత పాడే ఉపరాష్ట్రపతి వంటి మద్దతుదారులు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారంటే ఇటీవల సుప్రీంకోర్టు ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన చారిత్రక తీర్పు కారణం. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి శాసనసభ ఆమోదించిన తీర్మానాలకు అంగీకార ముద్ర వేయకుండా తొక్కి పట్టడాన్ని, తర్వాత వాటిని రాష్ట్రపతికి పంపించడాన్ని విచారించిన కోర్టు ఈ తీర్పునిచ్చింది. గవర్నర్ అనుసరిస్తున్న ఈ తీరు చట్టరీత్యా తప్పని, చట్ట విరుద్ధమని ప్రకటించింది. ఆయన ఇలా తొక్కి పట్టిన 10 బిల్లులను ఆమోదించినట్టే పరిగణించాలని 142 అధికరణం మేరకు ప్రకటించింది. ఈ విషయం న్యాయస్థానం సరైన రీతిలో జోక్యం చేసుకుని గవర్నర్ రాజ్యాంగ విరుద్ధ చర్యను చక్కదిద్దింది. బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాలున్న చోట్ల జోక్యం చేసుకుని ఆటంకాలు కల్పించేందుకు గవర్నర్లను పనిముట్లుగా వాడుతున్న బిజెపి కి ఇది కార్యనిర్వాహక వర్గం, పార్లమెంటు అధికారాల ధిక్కారంగా కనిపిం చింది. కేంద్రంలోని బిజెపి నేతృత్వ ప్రభుత్వం అనుసరించే ఈ నిరం కుశ ధోరణులనే ఇప్పుడు సుప్రీంకోర్టులో జయప్రదంగా సవాల్ చేయబడ్డాయి.

### వక్ఫ్ చట్టంలో తప్పులు

వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అధ్యక్షతన గల త్రిసభ్య ధర్మాసనం మొదట్లోనే ఆ చట్టంలోని కొన్ని అంశాలు, ఒక మత బృందానికి లేదా అల్ప సంఖ్యాకులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘించేవిగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. 'వినియోగంలో వక్ఫ్' అన్న భావనను పూర్తిగా లేకుండా చేసే తప్పు నిబంధనలను కోర్టు గమనంలోకి తీసుకుంది. ఈ చట్టం అమలుకు వచ్చేట్లయితే దీని ద్వారా ఒక్క పోటుతో వేలకు వేల వక్ఫ్ ఆస్తులు చెల్లకుండా పోతాయని పేర్కొంది. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను ఎలా నియమిస్తారని కోర్టు ప్రశ్నించింది. దేవాలయాల ట్రస్టులు బోర్డులలో ముస్లింలను నియమించవచ్చునా అని అడిగింది. వక్ఫ్ ఆస్తులపై వివాదాల పరిష్కారంలో కలెక్టర్ల పాత్రపై కూడా ప్రశ్నలు వేసింది. ఈ విషయంలో మధ్యంతర ఉత్తర్వు రాకుండా అడ్డుకునేం దుకోసమే సొలిసిటర్ జనరల్ కోర్టు తుది నిర్ణయం చేసే వరకు కేంద్రం వినియోగంలో వక్ఫ్ అన్న అంశాన్ని మార్చబోదని అధికారికంగా చెప్పారు. కోర్టు తదుపరి విచారణ మే 5వ తేదీన జరగనుంది.

### న్యాయ వ్యవస్థకు బెదిరింపులు

వక్ఫ్ చట్టంపై కోర్టు తీసుకున్న ఈ వైఖరి కరుడుగట్టిన నిశికాంత్ దుబే వంటి బిజెపి నేతలకు దురాగ్రహానికి కారణమైంది. ఉన్నత న్యాయ వ్యవస్థను బెదిరించేవిగా, ఒత్తిడి చేసేవిగా వారి వ్యాఖ్యలను చూడవలసి ఉంది. వారి మాటలను సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఖండించింది. అవి ప్రధాన న్యాయమూర్తిని అవమానించే విధంగా ఉన్నాయని పేర్కొంది. దుబేపై కోర్టు ధిక్కార చర్యల పిటిషన్‌కు అనుమతినివ్వాలని అటార్నీ జనరల్‌ను అభ్యర్థించింది. అన్ని రాజ్యాంగ వ్యవస్థలను తన అదుపులోకి తెచ్చుకోవాలనే నిరంకుశ ప్రయాణంలో సుప్రీంకోర్టును కూడా వదిలిపెట్టడంలేదు. ఏమైనా ఎన్ని ప్రయత్నాలు చేసినా అది ఉన్నత న్యాయవ్యవస్థను పట్టుకోలేకపోయింది. అది పూర్తిగా లోబడేలా చేసుకోలేక పోయింది.

### స్వతంత్రతను కాపాడుకోవాలి

ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు కేంద్ర ఏజెన్సీలు లక్ష్యంగా చేసుకున్న వారి హక్కులను, బెయిల్ మంజూరును కాపాడే విధంగా తీర్పులు వెలువరించింది. దీంతోపాటు రాష్ట్రాల శాసనసభల హక్కులను కాపాడే విధంగా, గవర్నర్ల అధికార దుర్వినియోగాన్ని అడ్డుకునే విధంగా వ్యవహరించింది. ముస్లింల హక్కులను కాలరాచే చర్యలతో కోర్టు ఏకీభవించలేదనే విధంగా కూడా సంకేతాలు వెలువడ్డాయి. వీటి ఫలితంగానే ఉన్నత న్యాయస్థానంపై మరోసారి దాడి మొదలైంది.

# శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా

## మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ

## డిజిపిని కలిసి చర్చించిన ఎంపి రఘునందన్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయం ధ్వంసం చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని మెదక్ ఎంపీ రఘునందన్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డితో ఘునందన్ రావు భేటీ- అయ్యారు. ఘటన మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా పోలీసులు రాలేదు.. కేవలం హిందువుల మీద 4 ఎఫ్ఐఆర్లు పెట్టారు.. నాలుగు పేర్లు రాసి ఆదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు- అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సాలోని పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలుకు పోయారు.. ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు.. సీసీ కెమెరాలు బాగున్నాయి.. కమాండ్ కంట్రోల్ ఉందని పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు అని డీజీపీని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. అయితే, అక్కడ మదర్సలోఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరా అని ఎంపీ రఘునందన్ రావు అడిగారు. టోపీ పెట్టుకుంటే మనోడు అని కాపాడుతున్నారు.. అక్కడ మదర్సలో ఉండే 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు..నేర్పుతున్నారని ప్రశ్నించారు. అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు అని మండిపడ్డారు. రామాలయం జాగాలో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్.. ఆ మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి అని డిమాండ్ చేశారు. శివనగర్, సదాశివ పేటలో ఉన్నట్టు వంటి మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు అని అడిగారు. దీంతో పాటు- రాష్ట్రంలో ఉన్న ప్రతీ మదర్సలోని వారందరూ ఏ రాష్ట్రం, ఏ దేశం వాళ్ళు.. వారికి ఏం నేర్పిస్తున్నారో సీఎస్, డీజీపీ చూడాలన్నారు. ఇక, ముత్యాలమ్మ దేవాలయం సంఘటన తర్వాత మీ ఇం-టె-లిజెన్స్ ఎందుకు వైఫల్యం చెందింది.. అక్కడ ఏం జరిగిందని గుమిగూడిన అందరినీ రిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని రఘునందన్ రావు పేర్కొన్నారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తెలంగాణతో పాటు- హైదరాబాద్ లో ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్, రోహింగ్యాలను వెళ్లగొట్టకపోతే భాగ్య నగరం మండుతుందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. హైదరాబాద్ లో 70 వేల మంది రోహింగ్యాలు ఉన్నారని అంటున్నారు.. ఇంతకీ ఏం జరుగుతున్నాదని ప్రశ్నించారు. గతంలో డీజీపీ ఆఫీసు మీద బురఖాలో వచ్చి దాడి చేసిన ఘటనను మర్చిపోవద్దని గుర్తు చేశారు. అహింసో పరమో ధర్మో అనేది మా నినాదం కానీ మమ్మల్ని ఇబ్బంది పెడితే హింస ఉంటది అని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.



# బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

## తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె-ల్ల÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న



పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇం-టె-స్ట్ పెరిగింది అని సె-టైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# ధోనీని బ్లేమ్ చేయొద్దు!

### సీఎస్కే జట్టు కూర్పుపై ధోనీకి సంబంధం లేదు

### మాజీ ప్లేయర్ సురేశ్ రైనా


2025 ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. తొమ్మిదింట్లో ఏడు ఓటములతో సీఎస్కే దాదాపు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే సీఎస్కే జట్టు కూర్పు, వేలంలో ఆటగాళ్ల కొనుగోలుపై ఆ టీమ్ మాజీ ప్లేయర్ సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. మెగా వేలంలో సరైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవడంలో సీఎస్కే చురుగ్గా వ్యవహరించలేదని రైనా వ్యాఖ్యానించాడు. అయితే ధోనీ ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనేవాడు కాదని గుర్తు చేశాడు.'కాశీ సర్‌కు అడ్మినిస్ట్రేషన్‌వలో 30ఏళ్లకు అనుభవం ఉంది. క్రికెట్ వ్యవహారాలు, ఆటగాళ్లను ఎలా కొనుగోలు చేయాలి, గ్రూప్‌ను ఎలా నిర్వహించాలనే విషయాలపై రూపా మేడమ్‌కు పట్టు ఉంది. అయితే ఈసారి మాత్రం ఎంపిక సరైన విధంగా ఉన్నట్లు అనిపించలేదు. ఇదే అందరి అభిప్రాయం. ధోనీ ఉన్నా కూడా ఇలా ఎందుకు జరిగిందని కొందరు అడుగుతారు. నిజాయతీగా చెప్పాలంటే నేను ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనలేదు. ఆ చర్చల్లో భాగం కాలేదు. ఎప్పుడైనా సరే నేను రిటైన్ చేసుకున్న ప్లేయర్ల గురించే మాట్లాడేవాడిని. ధోనీ కూడా తన నిర్ణయం చెప్పేవాడు. కానీ వేలంలో ఎప్పుడూ భాగం కాలేదు"కోర్ గ్రూప్‌లోని సభ్యులే వేలంలో పాల్గొంటారు. వేలానికి ధోనీ హాజరుకాడు. ఓ నలుగైదుగురు పేర్లను మాత్రమే సూచిస్తాడు. ఎవరిని రిటైన్ చేసుకోవాలో చెబుతాడు. 43 ఏళ్ల వయసులో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన ధోనీ కష్టపడితే మిగిలిన పది మంది ఏం చేస్తున్నారు? అందులో కొందరికి రూ.18 కోట్లు, రూ.17 కోట్లు, రూ.12 కోట్లు దక్కాయి. మేనేజ్‌మెంట్ నమ్మి అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. కానీ, పదే పదే అదే తప్పులతో ఫెయిల్ అవ్వడం చూస్తున్నాం' అని రైనా పేర్కొన్నాడు.అలాగే ధోనీ ఉన్నప్పటికీ మిగిలిన ఆటగాళ్లు రాణిస్తేనే గెలవడం సాధ్యమని పేర్కొన్నాడు. కాగా, ఈ సీజన్?లో చెన్నై ఇప్పటివరకు 9 మ్యాచ్?లు ఆడగా, కేవలం రెండే విజయాలు నమోదు చేసింది. 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది.

# తొలిసారి సొంతగడ్డపై 4 మ్యాచ్‌లు ఓడిపోయింది

అక్షిత ప్రతినిధి :



ఐదుసార్లు ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ లోనూ తడబాటు చూపిస్తోంది. 2023లో చివరిసారిగా చాంపియన్ గా నిలిచిన ఈ జట్టు.. గతేడాది ఐదో స్థానంలో నిలిచి, త్రుటిలో ప్లే ఆఫ్ చాన్స్ పోగొట్టుకుంది. గతేడాది జరిగిన మెగావేలంలో కొత్త జోష్ తో కనిపించిన సీఎస్కే.. ఆ జోరును టోర్నీలో చూపించడంలో విఫలమైంది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్ లు ఆడి, కేవలం రెండింటిలోనే గెలిచింది. ఏడు మ్యాచ్ ల్లో ఓడిపోయి, ప్లే ఆఫ్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. అద్భుతం జరిగితేనే చెన్నై ప్లే ఆఫ్స్ కు చేరుకునే అవకాశముంది. ఇక వేలంలో సరైన ఆటగాళ్లను తీసుకోకపోవడంతోనే సీఎస్కే ఓటమిపాలైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై తాజాగా ఆ జట్టు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా వ్యాఖ్యానించాడు. టోర్నీ ఆరంభంలో సరైన ఆటగాళ్లను పిక్ చేయక పోవడంతోనే ఓటములు ఎదురయ్యాయని వాపోయాడు. ఈ సీజన్ లో దేశవాళీ సినియర్ ప్లేయర్లయిన రాహుల్ త్రిపాఠి, దీపక్ హూడా, విజయ్ శంకర్ లను తీసుకుంది. అలాగే రవిచంద్రన్ అశ్విన్ కూడా పునరాగమనం చేశాడు. వీరంతా సత్తా చాటడంలో విఫలమయ్యారు. ఏ ఒక్కరూ తమ దైన శైలిలో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. వరుస ఓటములు ఎదురైనా కొత్త ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వకపోవడం కూడా ప్రభావం చూపించింది. అంతా అయిపోయాక, షేక్ రషీద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రివిస్ లాంటి ఆటగాళ్లను చాన్స్ లివ్వడం, వాళ్లు నిరూపించుకోవడం అంతా చూశారు. సరైన గేమ్ ప్లానింగ్ లేకపోవడంతోనే సీఎస్కే ఓటమి పాలైంది. సొంతగడ్డపై అత్యంత బలమైన జట్లలో సీఎస్కే ఒకటి, దశాబ్దానికిపైగా కొన్ని జట్లు అక్కడ విజయం సాదించలేక పోయాయి. అయితే ఈ సీజన్ లో మాత్రం ఈ రికార్డుకు చెల్లు చీటీ పడింది. 17 ఏళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, 15 ఏళ్ల తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్, 12 ఏళ్ల తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ చేపాక్ లో తొలి విజయం సాదించి, చెన్నై కోటను బద్దలు కొట్టాయి. ఇక ఈ సీజన్ లో గాయాలతో సతమతమవడం కూడా జట్టును దెబ్బ తీసింది. గాయంతో రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దూరమవ్వడం, మోకాలి గాయంతోనే తాజా కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఆడటం, విదేశీ ప్లేయర్లు రచిన్ రవీంద్ర, డేవన్ కాన్వే, శామ్ కరన్ విఫలం కావడం దెబ్బ తీసింది. ఇక ఇప్పటికే ఏడు మ్యాచ్ లు ఓడిన చెన్నై, మిగతా 5 మ్యాచ్ ల్లో విజయం సాధిస్తే, ఏదైనా చిన్న అవకాశం ఉండొచ్చు. అయితే దానికి చాలా సమీకరణాలు కలిసి రావాలి. ఏదేమైనా అసలు తప్పు ఎక్కడ జరిగిందో విశ్లేషించుకుని, తర్వాత ఏడాది బలంగా రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.




# విమాన చార్జీలకు రెక్కలు!

### అంతర్జాతీయ రూట్లలో 12 శాతం వరకు పెరగనున్న చార్జీలు పాకిస్థాన్ గగనతలం మూసివేయడమే కారణం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

: విమాన చార్జీలకు మళ్లీ రెక్కలు వచ్చాయి. పహెల్గాంపై తీవ్రవాదులు దాడుల నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. దీంతో పాకిస్థాన్ ఒక అడుగుముందుకేసి ఆ దేశ గగనతలాన్ని మూసివేసింది. దీంతో పాకిస్థాన్ గగనతలం నుంచి దేశీయ విమాన సర్వీసులు వెళ్లే అవకాశాలు లేకపోవడంతో చుట్టూ తిరిగి ప్రయాణించడంతో ఆయా విమానయాన సంస్థలు ప్రయాణికులపై భారం మోపడానికి సిద్ధమవుతున్నాయి. పాక్ గగనతలం నుంచి వెళ్లే యూరప్, ఉత్తర అమెరికా, మధ్యప్రాచ్యం వెళ్లే అంతర్జాతీయ ప్రయాణికుల విమాన చార్జీలు 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశాలున్నాయని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రతిగా పాకిస్థాన్ తన గగనతలంపై నిషేధం విధించడంతోపాటు సరిహద్దును మూసివేసింది.

### పెరగనున్న ప్రయాణ సమయం

భారత్ నుంచి ఉత్తర అమెరికా, బ్రిటన్, యూరప్, మధ్యప్రాచ్య దేశాలకు వెళ్లే అంతర్జాతీయ ప్రయాణికుల సమయం మరింత పెరగనున్నది. ఈ విషయాన్ని ఇప్పటికే ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు సమాచారాన్ని చేరవేశాయి. పాక్ గగనతలం మూసివేయడంతో అమెరికా, యూరోపియన్ దేశాలకు వెళ్లే విమాన ప్రయాణ సమయం 2 గంటల నుంచి 2.5 గంటల వరకు పెరగనున్నదని సీనియర్ పైలెట్ ఒకరు చెప్పారు. ఢిల్లీ, అమృత్‌సర్, జైపూర్, లక్నో, వారణాసి నుంచి విదేశాలకు వెళ్లే ప్రయాణికులపై ప్రభావం చూపుతున్నదని పేర్కొన్నారు. ప్రయాణ సమయం పెరగడంతో విమాన సంస్థలపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా టికెట్ చార్జీలను పెంచడానికి సమాయత్తమవుతున్నాయి. గగనతలం మూసివేయడంతో చమురు వినిమయం పెరగడం, నిర్వహణ ఖర్చులు అధికం కావడం కూడా ఇందుకు కారణమని ఆయన విశ్లేషించారు.

### ఎయిర్ ఇండియా దారిమళ్లింపు

పాక్ గగనతలం మూసివేయడంతో ఎయిర్ ఇండియాకు చెందిన పలు విమాన సర్వీసులను దారి మళ్లించింది. ఉత్తర అమెరికా, బ్రిటన్, యూరప్, ఇతర దేశాలకు ప్రయాణించే అంతర్జాతీయ ఫ్లైట్ సర్వీసులు కొత్త రూట్‌లో వెళ్తున్నాయి. దీంతో వీటి ప్రయాణం సమయం మరో రెండు గంటలు పెరుగుతున్నదని తెలిపింది. మరో విమానయాన దిగ్గజం ఇండిగో..అంతర్జాతీయ రూట్లలో నడిచే విమాన సర్వీసులపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నదని, ప్రయాణికులకు తమ పరిస్థితిని వివరించనున్నట్లు తెలిపింది. ప్రయాణికులకు కలిగించే అసౌకర్యాన్ని మేము అర్థం చేసుకోగలం..మీ గమ్యాన్ని చేర్చడానికి తమవంతుగా కృషి చేయనున్నట్లు ఎక్స్‌లో పేర్కొంది. ఈ రెండు సంస్థలతోపాటు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలకు చెందిన సర్వీసులు కూడా ఈ రూట్‌లో నడుస్తున్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..


# ఏమి కొనేటట్టు లేదు.. సామాన్యుడికి అందని ద్రాక్షగా పుత్తడి

### కొనడానికి వెనుకంజవేస్తున్న మహిళలు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

బంగారం ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. పదిగ్రాముల పుత్తడి ధర లక్ష రూపాయల మార్క్‌ను అధిగమించి సామాన్యుడికి అందని స్థాయికి చేరుకున్నది. దీంతో సామాన్యుడితోపాటు మహిళలు కొనుగోలు చేయడానికి జంకుతున్నారు. అక్షయ తృతీయ, వివాహం సందర్భంగా బంగారాన్ని కొనుగోలు చేస్తుంటారు, కానీ ప్రస్తుతం ధర లక్ష స్థాయిలో ఉండటంతో మధ్యస్థాయి కుటుంభాలు వీటికి దూరంగా ఉంటున్నారు. ఇప్పటికే ఇతర ఖర్చులు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలపై బంగారం పిడుగు పడ్డట్టు అయిందని విశ్లేషకులు భావిస్తున్నారు. దేశ రాజధానిలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.1,800 ఎగబాకి చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1,01,600కి చేరుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టినప్పటికీ లక్ష రూపాయల దారిదాపుల్లోనే కొనసాగుతున్నది. పండుగ సీజన్‌తోపాటు కుటుంబ ఫంక్షన్లలో మహిళలు బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతారు..ప్రస్తుతం దీని ధర రికార్డు స్థాయిలో పలకడంతో మహిళలు నిరుత్సాహానికి గురవుతున్నారు. గతేడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు బంగారం ధరలు 29 శాతం లేదా రూ.22,650 పెరిగింది. ఈక్విటీ మార్కెట్లు, బాండ్ల కంటే పసిడి అత్యధిక రిటర్నులను పంచింది. దేశవ్యాప్తంగా ఉన్న మహిళ వద్ద 24 వేల టన్నుల బంగారం ఉన్నదని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజాగా అంచనాను విడుదల చేసింది.

# టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక









## మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా

### మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు

**శ్రీకాకుళం, అక్షిత ప్రతినిధి :**

టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని.. కొందరు జాలర్ల ఆదాయం కూడా కాజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వెనకబడిన వర్గాలన్నీ కూటమికి అండగా నిలిచాయని.. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తామని సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు. వేట విరామ సమయంలో జాలర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. 'గత నాయకుల మాదిరిగా మేము కూడా బటన్ నొక్కొచ్చు కానీ.. నేరుగా మీ దగ్గరికే వచ్చాం.. మీ సమస్యలు తెలుసుకున్నాం. మీ కష్టాలు తెలుసుకుని







నేరుగా పథకాలు అందిస్తున్నాం' అని తెలిపారు. అన్ని మత్స్యకార గ్రామాలను బాగుచేస్తామని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని.. ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరిచాలన్నారు. గతంలో నేతలు వస్తే చెట్టు- నరికేయడం.. పరదాలు కట్టడం జరిగేవని విమర్శించారు. గతంలో ఉద్దానం ప్రాంతానికి ఎర్రన్నాయుడు నీళ్లు సాధించారని గుర్తుచేశారు. ఇప్పుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తికాబోతోందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రావాలన్నారు. 9 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని..ఏడాదిలోగా షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో ఏపీ నుంచే 29శాతం అని చెప్పుకొచ్చారు. మత్స్యకారుల పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు- చేశామని. .అవకాశాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎచ్చెర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మా కంటే చిన్న వయస్సులో ఉన్నవారిలా చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారు. వేట నిషేధ భృతి పెంచుతానని హామీ ఇచ్చి మాట నిలబెట్టు-కున్నారు. జీవో 217 కూడా రద్దు చేసి మత్స్యకారుల హక్కులు కాపాడారు. వెనుకబడిన జిల్లా అంటూ విని విని విని బాధపడుతూ వచ్చా .. శ్రీకాకుళం సెట్ ఇవ్వాలంటే.. మన మైండ్ సెట్ మారాలి. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఒక్క పోర్ట్ లేకపోయింది. పోర్ట్‌తో పాటు- ఎయిర్ పోర్ట్ కూడా నిర్మిస్తాం. కేంద్రంతో మాట్లాడి జెట్టీలు, హార్బర్‌లు నిర్మిస్తాం. ఏం తక్కవ మన జిల్లాకు. అన్ని వనరులు ఉన్నాయి. యువత ఉపయోగించుకోవాలి.. సహకారం అందిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. కాగా.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిచనున్నారు. సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం అందించనున్నారు.ఈ పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.258 కోట్ల లబ్ధి చేకూరనుంది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com







# చైతూ రెస్టారెంట్ గురించి మాట్లాడిన ఎన్టీఆర్..

తెలుగు చిత్ర పరిశ్రమకి ఎన్టీఆర్, ఏఎన్ఆర్ రెండు కళ్లు లాంటి వారు. వారి కొడుకులే కాకుండా మనవలు కూడా ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ఎన్టీఆర్ మనవడు జూనియర్ ఎన్టీఆర్ పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగాడు. ఇక ఏఎన్ఆర్ మనవడు నాగ చైతన్య స్లో అండ్ స్టడీగా సినిమాలు చేస్తూ అదరగొడుతున్నాడు. ఇటీవల తండేల్ చిత్రంతో పెద్ద హిట్ కొట్టాడు. గతంలో ఎన్టీఆర్–ఏఎన్ఆర్ కలిసి పలు సినిమాలు చేశారు. తర్వాతి తరంలో హరికృష్ణ– నాగార్జున కలిసి నటించారు. ఇక ఈ జనరేషన్‌లో జూనియర్ ఎన్టీఆర్ %–% నాగ చైతన్య కలిసి నటిస్తే చూడాలని ఫ్యాన్స్ అనుకుంటున్నారు.అయితే ఎన్టీఆర్ ఇటీవల దేవర మూవీ ప్రమోషన్ కోసం జపాన్ వెళ్లిన విషయం తెలిసిందే. 'దేవర' సినిమా జపాన్‌లో మార్చి 28వ తేదీన విడుదల అయ్యింది. ఈ మూవీ ప్రమోషన్ కోసం అక్కడికి వెళ్లిన ఎన్టీఆర్ పలు ఇంటర్వ్యూలలో పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డైరెక్టర్ శివ కొరటాలతో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఎన్టీఆర్.. నాగచైతన్య గురించి ఆయన రెస్టారెంట్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తాను జపాన్ ఫుడ్ ని చాలా ఇష్టంగా తింటానని, హైదరాబాదులో జపాన్ ఫుడ్ తినాలని అనిపిస్తే కచ్చితంగా 'షోయు' రెస్టారెంట్ కి వెళతానని చెప్పుకొచ్చాడు. ఆ రెస్టారెంట్ నా స్నేహితుడు, నటుడు నాగచైతన్యది. ఆ రెస్టారెంట్లో మనకు చాలా రకాల జపాన్ ఫుడ్స్ లభిస్తాయి. అందులో సుషీ అనే జపనీస్ ఫుడ్ అంటే నాకు ఎంతో ఇష్టం అమేజింగ్‌గా ఉంటుందని తెలియజేశాడు.





## నాని ఫస్ట్ శాలరీ.. చెక్ బౌన్స్.. ఆ తర్వాత ఏం చేశాడంటే..!

నేచురల్ స్టార్ నాని ఇప్పుడు రూట్ మార్చాడు. మాస్ చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నాడు. దసరా తర్వాత హిట్ 3 అనే మాస్ మసాలా మూవీతో పలకరించడానికి రెడీ అయ్యాడు.ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1న విడుదలయ్యేందుకు సిద్ధమైంది. ఈ చిత్రానికి 'ఏ' (పెద్దలకు మాత్రమే) సర్టిఫికెట్ ఇచ్చారు. దీంతో 13 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలు ఈ సినిమా వీక్షించడానికి అనుమతి లేదని చెప్పారు. నాని తన సొంత నిర్మాణ సంస్థ వాల్ పోస్టర్ సినిమా పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించగా, గత కొద్ది రోజులుగా మూవీ ప్రమోషనల్ కార్యక్రమాలతో బిజీ అయ్యారు. ఈ క్రమంలో నాని పలు ఇంటర్వ్యూలు ఇస్తూ ఆసక్తికర విషయాలు తెలియజేస్తున్నారు.




## అభిమానులు దేవుడిచ్చిన వరం!

సినీరంగంలో తాను పడిన కష్టానికి ఫలితంగానే వేల మంది అభిమానుల్ని సంపాదించుకున్నానని, వాళ్లను దేవుడిచ్చిన వరంగా భావిస్తానని అగ్ర కథానాయిక సమంత చెప్పింది. చెన్నైలో ఓ ప్రైవేట్ సంస్థ నిర్వహించిన కోలీవుడ్ గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డునందుకుంది. ఈ సందర్భంగా ఆమె తన కెరీర్‌తో పాటు కష్టకాలంలో వెన్నంటి వున్న ఆత్మీయుల గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురైంది. కేవలం ఏదో ఒక తప్పుడు నిర్ణయం వల్ల కెరీర్ ప్రభావితం అవుతుందన్నది అబద్ధమని, సరైన అవగాహన లేకుండా తీసుకునే ఎన్నో నిర్ణయాలు కెరీర్ గమనాన్ని నిర్దేశిస్తాయని తెలిపింది. తన ఆరోగ్యం బాగా లేనప్పుడు నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ఎంతో కేర్ తీసుకున్నాడని, తమ అనుబంధానికి పేరు పెట్టలేనని సమంత ఎమోషనల్ అయింది. 'కష్టకాలంలో రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాతోనే ఉంటూజాగ్రత్తగా చూసుకున్నాడు. అతను నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు లేదా రక్త సంబంధీకుడా అని చెప్పలేను. అంతటి బలమైన అనుబంధం మాది' అని సమంత పేర్కొంది. ప్రస్తుతం సమంత హిందీలో 'రక్త్ బ్రహ్మాండ్' అనే వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నది.

# దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'క' నామినేట్

నటుడు కిరణ్ అబ్బవరం నటించిన 'క' చిత్రానికి అరుదైన గౌరవం లభించింది. 15వ ప్రతిష్టాత్మక 'దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్'లో ఈ సినిమా నామినేట్ అయ్యింది. ఉత్తమ చిత్ర విభాగానికి 'క' నామినేట్ అయినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఢిల్లీ వేదికగా ఈ నెలాఖరున జరిగే వేడుకల్లో విజేతలు పురస్కారాలు అందుకోనున్నారు. నూతన దర్శకులు సుజిత్, సందీప్ దర్శకత్వంలో చింతా గోపాలకృష్ణరెడ్డి నిర్మించిన ఈ చిత్రం గత ఏడాది విడుదలై అఖండ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. నయన్ సారిక, తన్వీ రామ్ ఇందులో కథానాయికలు. ఫాంటసీ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని డాల్బీ విజన్ ఆటమ్స్ టెక్నాలజీతో మేకర్స్ తెరకెక్కించారు. ఇదో విభిన్నమైన కథ. కర్మసిద్ధాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. సగటు ప్రేక్షకునికి ఆద్యంతం సినిమా చూస్తే తప్ప అంతుచిక్కని స్క్రీన్‌ప్లేతో దర్శకులు సుజిత్, సందీప్ 'క'ను మలిచారు. వాణిజ్య పరంగా 50కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. దీనికి కొనసాగింపు కూడా ఉంటుందని, తొలి పార్ట్‌ని మించేలా 'క –2' తెరకెక్కిస్తామని దర్శకులు చెబుతున్నారు.



## 'సింగిల్' వచ్చేది ఆ రోజే..

వరుస విజయాలతో జోష్‌మీదున్నారు యువహీరో శ్రీవిష్ణు. ఆయన నటిస్తున్న తాజా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'సింగిల్'. కార్తీక్ రాజు దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ముక్కోణపు ప్రేమకథా చిత్రమిదని, ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, ఆద్యంతం హాస్యంతో అలరించే చిత్రమిదని మేకర్స్ తెలిపారు. కేతికశర్మ, ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాతలు: విద్యా కొప్పినీడి, భానుప్రతాప్, రియాజ్ చౌదరి, రచన–దర్శకత్వం: కార్తీక్‌రాజు.



# శ్రీనగర్ నుంచి విమాన టిక్కెట్లు రద్దు

## వెనక్కి వచ్చేస్తున్న పర్యాటకులు

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

కశ్మీర్ పర్యాటకం ఒక్క దెబ్బకు కుదేలవుతుంది. పహల్గావ్ ఘటనతో టూరిస్టులు వెనక్కి తగ్గుతున్నారు. కశ్మీర్ హోటళ్ళ నుంచి ఫ్యూచర్ క్రెడిట్ అవకాశాలు ఇచ్చాయి. ఇప్పుడు బుక్ చేసుకున్నవి వచ్చే సీజన్ వరకూ రిజర్వులో ఉంచుకునే అవకాశం కల్పించాయి. విమాన టికెట్లు రద్దు చేసుకుంటే మొత్తం సొమ్మును విమానయాన సంస్థలు తిరిగి ఇచ్చేస్తున్నాయి. విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చేసిన ఏర్పాటుతో టూరిస్టులకు ఊరట లభించింది. ప్రత్యేక ఆఫర్లు ఇచ్చినా పర్యటకులు ఉండడానికి సిద్ధంగా లేమని అంటున్నారు . మరో మూడు నెలల వరకూ కశ్మీర్ పర్యాటకంలో నిస్తేజం తప్పదని స్థానికులు అంటున్నారు. అమర్‌నాథ్ యాత్రికులు సైతం వెనకడుగు వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. పహల్గాం ఘటనలో ఏపీకి చెందిన చంద్రమౌళి మృతి చెందారు. బుధవారం రాత్రి చంద్రమౌళి మృత దేహానికి విశాఖ ఎయిర్ పోర్టులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. గురువారం పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చంద్రమౌళి ఇంటికి వచ్చి ఆయనకు నివాళులు అర్పించి చంద్రమౌళి భార్యను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందజేసింది. విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చంద్రమౌళి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కును అందజేశారు.

# బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

## తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరఫున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసులు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 13కు హైకోర్టు వాయిదా వేసింది.

# పక్కింటి ఇల్లాలిపై కన్నేసి అత్యాచార యత్నం

## ప్రతిఘటించడంతో హత్య...ఆపై ఆత్మహత్య

**రాజన్నసిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

సిరిసిల్ల జిల్లాలో దారుణ సంఘటన చోటుచేసుకుది. పక్కింటి మహిళపై ఓ వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడి.. ఆ తర్వాత హత్య చేసి చంపేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం.. జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో రేఖ అనే వివాహితను పక్కింట్లో ఉంటున్న శ్రీకాంత్ అనే వ్యక్తి హత్య చేసి తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు. రేఖ భర్త ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్లాడు. మరోవైపు, శ్రీకాంత్ భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో చెల్లి అనే పిలిచే శ్రీకాంత్.. రేఖను ఇంట్లోకి వచ్చిన సమయంలో ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించడంతో కోడవలితో నరికి చంపాడు. తర్వాత భయంతో శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్ట్ మార్టం కోసం రెండు మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో భారీగా పోలీసులు మోహరించారు.

# ఘనంగా మేడు వేడుకల నిర్వహణ

## సిఐటియు జిల్లా నాయకుల వెల్లడి

**కడప, అక్షిత ప్రతినిధి :**

జిల్లా వ్యాప్తంగా మే ఒకటో తేదీ నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మికులు, నాయకులు 36 మండలాల్లో జెండాలు ఆవిష్కరించాలని తెలిపారు. ర్యాలీ, సభలు నిర్వహించాలని చెప్పారు. కార్మికవాడల్లో పట్టణాల్లో, నివాస ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల కార్యక్రమాలకు విభజించారని గుర్తు చేశారు. ఈ హక్కును కాలరాయడం దుర్మార్గమని చెప్పారు. 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టు-కుని మే 20న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మిదేవి, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

# విజయవాడకు బ్రాండ్ ఇమేజ్

## టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్యస్పందన

## ఎంట్రీలను మే 10 వరకు స్వీకరించాలని నిర్ణయం

## వెల్లడించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడిని జతచేసి 200 మందికి పైగా తమ ఎంట్రీలను పంపారని, ఔత్సాహికులకు మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎంట్రీలకు మే 10న చివరితేదీగా నిర్ధారించినట్లు జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ -టైటిల్ పోటీ-లను నిర్వహించాలనే ఆలోచన రావడం జరిగిందన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే విధంగా నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని, ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరామన్నారు. దరిమిలా ఇప్పటివరకు దాదాపు 200కు పైగా ఎంట్రీ-ల ద్వారా అత్యద్భుతమైన -టైటిళ్లను, ట్యాగ్‌లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. వాటిని పరిశీలించడంతో మరింత ఉత్సాహం పెరిగి, మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో మే 10వ తేదీ ఎంట్రీ-లకు చివరితేదీగా నిర్ధారించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బ్రాండ్ -టైటిల్, ట్యాగ్‌లైన్‌ను మెయిల్ ఐడీకి పంపాలని, దీంతో పాటు పంపిన వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును తెలియజేయాలన్నారు. గడువు తేదీ అనంతరం విజయవాడ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచేలా అత్యుత్తమమైన -టైటిల్, ట్యాగ్‌లైన్లను ఎంపిక చేయడం జరుగుతుందని, విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులతో పాటు వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామన్నారు. పోటీల్లో పాల్గొని ఎంట్రీలు పంపిన ప్రతిఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

# కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?

## మూడేళ్లలోనే కట్టారు...మూడేళ్లలోనే కూలిపోయింది

## కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు.



మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమిషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

# వివాహేతర సంబంధంతో చిన్నారి హత్య

**చెన్నై, అక్షిత ప్రతినిధి :**

వివాహేతర సంబంధానికి అడ్డం వస్తోందని ఆగ్రహించిన ఓ తల్లి, ఆమె ముగ్గురు ప్రియులు రెండున్నరేళ్ల బాలికపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా చిన్నారికి మద్యం తాగించి పడుకోబెట్టేందుకు యత్నించారు. దెబ్బలకు తాళలేక ఆ చిన్నారి మృతి చెందింది. తమిళనాడు తిరునల్వేలి జిల్లాలో జరిగిన ఈ ఘోరానికి సంబంధించిన వివరాలిలా వున్నాయి... దిసైవినై ద్వారంబట్టు ప్రాంతంలో శరత్, బృంద (25) అనే భార్యాభర్తలు నివసిస్తున్నారు. వేర్వేరు కులాలకు చెందిన వీరు నాలుగేళ్ల క్రితం ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. వీరికి దర్శిని (2) అనే కుమార్తె ఉంది. శరత్ కోవైలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బృంద కొంతమంది యువకులతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో గత బుధవారం రాత్రి లింగసెల్వం, ముత్తుచుదర్, బెంజమిన్ అనే ముగ్గురు యువకులు బృందాను, ఆమె కుమార్తె దర్శినిని వాళతొట్టమ్ అనే ప్రాంతానికి తీసుకెళ్ళారు. ఆ తర్వాత దర్శినిని రోడ్డు పక్కనే కూర్చోబెట్టి బృందాతో గడిపేందుకు వెళ్లారు. ఆ సమయంలో చిన్నారి ఏడుస్తుండడంతో. తమకు అంతరాయం కలిగిస్తుందని ఆగ్రహించిన ముగ్గురు యువకులు, బృంద కలిసి ఆ చిన్నారి చేత బలవంతంగా మద్యం తాగించగా, కొద్దిసేపటికే ఆ చిన్నారి ప్రాణాలు విడిచింది. ఇంత జరిగినా ఏ మాత్రం దిగులు చెందని బృంద మరుసటి రోజు తన కుమార్తె అనారోగ్యంతో మృతి చెందినట్లు- నాటకమాడింది. భర్త, కుటుంబీకులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

## నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం

**నాగర్ కర్నూలు, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ- నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ- స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త ,

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం, 27 ఏప్రిల్ 2025
పేజీలు : 8

## గులాబీ జాతరకు ఉప్పెనల కదులుదాం



వార్త 8లో

# నేడు వరంగల్‌లో బిఆర్‌ఎస్ వజ్రోత్సవ వేడుక

- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
- కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్

వరంగల్ బిఆర్‌ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్‌ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷–కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు.



వార్త 2లో



## నూతన గృహప్రవేశం హాజరైన మండల నాయకులు

వార్త 8లో



## అరుణాచలేశ్వర క్షేత్రాన్ని దర్శించుకున్న యలమంచి టీమ్ సభ్యులు

వార్త 8లో

## శాంతి ర్యాలీ నిర్వహించిన కాలనీ వాసులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి గచ్చిబౌలిలోని టి ఎన్ జీ ఓ కాలనిలో పెహల్గామ్ లో జరిగిన అమానుష ఘటనను ఖండించిన కాలనీ వాసులు కాలనీ లో శనివారం రోజు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని, దేశ ద్రోహులను వదలద్దని కఠినంగా శిక్షలు ఉండాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## పహల్గాం ఉగ్రవాదుల దాడికి నిరసనగా వికాస వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పహల్గాం ఉగ్రవాదులదాడికి నిరసనగా వికాస వేదిక సాహితీ సంస్థలో ఖమ్మంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు మయూరి సెంటర్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు కవులూ రచయితలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ప్రపంచశాంతి వర్ధిల్లాలి . ఉగ్రవాద దాడులను నిరసించారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా ఖబర్దార్ ఖబర్దార్ అని నినాదాలు చేశారు.ఈ ప్రదర్శన లో వికాస వేదిక సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఆంగో జయ వాసు వేదిక ఉపాధ్యక్షులు మలిశెట్టి కృష్ణమూర్తి భారతి శ్రీనివాస్ గాజుల వసంత రెంటాల చిన్న హుస్సేన్ గరిడేపల్లి శోభనాద్రి మందుల వీర భద్రం పాల్గొన్నారు.





## అంగన్వాడీ కేంద్రాలు అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సత్య శారద

వార్త 8లో

# నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

## భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు

## 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా

## కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి

## కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్

**హైదరాబాద్, అక్షిత బ్యూరో :**

వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# భవన నిర్మాణ అనుమతులు ఇక సులభతరం

## -భూక్యా సురేష్ నాయక్ హర్షం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ అనుమతులు ఇక సులభతరం చేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్యా సురేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. బిల్డ్ నౌ ప్లాట్ ఫామ్ ను రూపొందించిన కాంగ్రెస్ సర్కార్. బిల్డింగ్ అప్రూవల్ పై నూతన మార్గదర్శకాలు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో భవన నిర్మాణ అనుమతుల. ఈ ఆధునిక అప్లికేషన్ బిల్డ్ నౌ ప్లాట్ ఫామ్ ను రూపొందించిన కాంగ్రెస్ సర్కార్ కు సురేష్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# లిక్కర్ కేసులో సిట్ దూకుడు

## సజ్జల శ్రీధర్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్

**విజయవాడ, అక్షిత బ్యూరో :**

మద్యం కుంభకోణంలో ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్ రెడ్డికి వచ్చే నెల ఆరో తేదీ వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. శనివారం ఉదయం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు ముగిసిన అనంతరం శ్రీధర్ రెడ్డిని ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు. ఈ కేసుపై ఏసీబీ కోర్టు విచారణ చేపట్టింది. విచారణలు ముగిసిన అనంతరం శ్రీధర్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. కాగా.. వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం వెలుగు చూసింది. ఈ స్కాంపై ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా విచారణ చేపట్టింది. ఈ కేసు విషయంలో సిట్ అధికారులు వేగంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే ఇదే కేసులో రాజ్ కసిరెడ్డిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ స్కాంలో ఎవరున్నా విడిచి పెట్టవద్దని ఏపీ ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది. దీంతో సిట్ అధికారులు ఈ కేసు విషయంలో దూకుడు పెంచారు. ఈ క్రమంలోనే మద్యం కుంభకోణంలో మరో కీలక వ్యక్తి సజ్జల శ్రీధర్ రెడ్డిని ని(శుక్రవారం) సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సిట్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు శ్రీధర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఈ రోజు(శనివారం) తెల్లవారుజామున విజయవాడకు అధికారులు తరలించారు. మద్యం కుంభకోణంలో కమిషన్ల వ్యవహారంలో సజ్జల శ్రీధర్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు- సిట్ అధికారులు గుర్తించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం విధానం మార్పు, కమిషన్లు, లోకల్ బ్రాండ్లపై జరిగిన సమావేశాల్లో సజ్జల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఇదే విషయాన్ని మీడియాకు మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కూడా చెప్పారు. కర్నూలులో స్పై డిస్టలరీను స్వాధీనం చేసుకుని మద్యం తయారీ చేయించారనే ఆరోపణలు సజ్జల శ్రీధర్ రెడ్డిపై ఉన్నాయి. సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్ట్‌తో వైసీపీలోని కొంతమంది నేతల్లో ఆందోళన నెలకొంది. సిట్ కార్యాలయంలో శ్రీధర్ రెడ్డిని సిట్ అధికారులు విచారించారు. మద్యం లావాదేవీలు, కమిషన్ల వ్యవహారాలపై అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. ఈ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచి సమగ్ర విచారణ జరుపుతున్నారు.

# వైసిపి హయాంలో అన్ని రంగాల్లో దోపిడీ

## లికక్ర్ దోపిడీలో అతిపెద్ద కుంభకోణం: నిమ్మల

పాలకొల్లు,

జగన్ పాలనలో అన్ని రంగాలూ దోపిడీకి గురయ్యాయని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. గతంలో డిస్టిబ్ర్యూటరీల నుంచి మద్యం షాపుల వరకు జగనే పెట్టుకున్నారని విమర్శించారు. లిక్కర్, శాండ్ మైన్స్, భూముల దోపిడీపైనే జగన్ దృష్టి పెట్టారన్నారు. పాలకొల్లు మండలంలో మన రైతు- మన రామానాయుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూ. కోటి విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైసీపీ హయాంలో జరిగినంత లిక్కర్ లూటీ- మరెక్కడా జరగలేదు. తెలంగాణలో డిస్టిలరీ స్కామ్‌తో పోలిస్తే జగన్ లిక్కర్ స్కామ్ ఎవరెస్టును తాకుతుందని నిమ్మల విమర్శించారు.

# మాజీ ఇఎన్‌సి హరిరామ్ నివాసాలపై సోదాలు

## భారీగా ఆస్తులు గుర్తించిన ఎసిబి

## మర్కూక్ ఎమ్మార్వో కార్యాలయంలోనూ సోదాలు

**హైదరాబాద్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఇరిగేషన్ శాఖ మాజీఇఎన్‌సి హరిరాం ఇంటిపై ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హరిరామ్ ఇంటితో పాటు- 14చోట్ల ఉదయం 6గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. గడిచిన 11 గంటలుగా ఆయా ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. హరిరామ్ భార్య అనిత ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. నీటిపారుదల శాఖలో అనిత డిప్యూటీ- ఇఇగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించారు హరిరాం. కేందరం ఇచ్చిన నివేదిక రిపోర్ట్ ఆధారంగా ఎసిబి సోదాలు చేపట్టింది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వానికి వేదిక ఇచ్చింది. నివేదికలో హరిరాంపై పలు కీలక అంశాలు ప్రస్తావించింది. కాలేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డట్లు-ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సి హరీరాం భారీగా ఆస్తులు కూడ పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్ లో 30 ఎకరాల్లో ఫామ్ హౌస్, హైదరాబాదులో లగ్జరీ ప్లాట్లు- గుర్తించింది ఏసీబీ.. గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం మార్కూక్ లో 30 నుంచి 100 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఆధారాలపై మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది.

# ఒక నాటి ఇంటర్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం






## -ఉపాధ్యాయులు విద్యార్థుల సంగమం

## -కేఎల్ సి వేదిక గా టైం ట్రావెల్

## జ్ఞాపకాలు నెమరు వేసుకున్న హృదయాలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఒకనాటి ఇంటర్మీడియట్ విద్యార్థు ఆపూర్వ సమ్మేళనం ఒకచోట ఆనాటి ఉపాధ్యాయులు విద్యార్థుల సంగమం.వేదికగా 2001 -03 లో టైం ట్రావెల్ చేసిన అపూర్వ దృశ్యమాలిక ఆప్యాయతలు అనురాగాలు ఆలింగనాలు కరచలనాలు పలకరింపులు.కొన్ని గంటల ఆహ్లాద వాతావరణం మరోసారి కలుసుకునే అవకాశాలు.ఎన్నెన్నో జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పలు హృదయాలు మధ్య జరిగిన ఈ కార్యక్రమం లో పలువురి ప్రసంగాలు భావోద్వేగాల తో చెమర్చని కళు ళ్ళ లేవు. ఖమ్మం నగరంలో కొన్ని దశాబ్దాల పాటు ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడం వారి భవిష్యత్తు కు మార్గదర్శకత్వం మార్గదర్శకత్వం వహించిన ఖమ్మం స్టడీ సర్కిల్ లో 2001 నుండి 23 వరకు తమ ఇంటర్ విద్యాభ్యాసన పూర్తిగా గావించుకున్న విద్యార్థులంతా శనివారం స్థానిక పాత కలెక్టరేట్ వెనుకాల కెఎల్ సి వేదికగా అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేవలం విద్యార్థులు మాత్రమే కాకుండా ఆనాటి ఉపాధ్యాయులు తరలిరావడం ప్రసంగాలు చేయడం ఖమ్మం స్టడీ సర్కిల్ అధినేత నరసింహారావు వీడియోస్ సందేశాన్ని ఇవ్వడం విశేష ఆకర్షణగా మధుర అనుభూతిగా నిలిచింది. ఖమ్మం స్టడీ సర్కిల్ అధినేత తన వీడియో ప్రసంగంలో జ్ఞాపకాలు మనిషి సంపద జ్ఞానం అటువంటి సంపదే జ్ఞాపకాలు కేవలం నెమరు వేసుకోవడం ఆ జ్ఞాపకాలలో మధురానుభూతులను గుర్తు చేసుకోవడం మాత్రమే కాకుండా ఆ జ్ఞాపకాల ను తాజాగా అప్పుడప్పుడు ఆవిష్కరిస్తుండాలని సూచించారు. తద్వారా అనేక విషయాలను మంచి చెడుల వ్యత్యాసాలను అనుభవ పాఠాల నుండి నేర్చుకున్న గుణ పాఠాలను జ్ఞాపకాల దొంతరలనుండి తీస్తూ భవిష్య త్తు తరాలకు అందజేయాలని కోరారు. హార్వెస్ట్ కరస్పాండెంట్ పార్వతి రెడ్డి ఆమె భర్త గోపాల్ పాల్గొన్న ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళనంలో సివిక్స్ లెక్చరర్ జగదీష్ ఎకనామిక్స్ లెక్చరర్ మృత్యుంజయరావు సంస్కృతం లెక్చరర్ గోదాదేవి లు మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయుడు తన విద్యార్థి ఎదిగితే ఎంతో సంతోషపడతారని బాల్యంలో విద్యార్థులను దండించడం వెనుక వారి భవిష్యత్తు ను దిశా నిర్దేశం తీయాలనే తపన మాత్రమే అని స్పష్టం చేశారు. పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం లో విద్యార్థుల సంగమం మాత్రమే సాధారణంగా జరుగుతుందని ఈసారి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల సంగమం జరగటం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయిన తమకు కూడా బాగా స్వామ్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఖమ్మం స్టడీ సర్కిల్ అధినేత నరసింహారావు తనయుడు గిరిధర్ కూడా మాట్లాడుతూ ఈ బ్యాచ్ కు తనకు ఒక అనుబంధముందని అన్నారు. ఈ బ్యాచ్ ఇంటర్ పూర్తి చేసుకుని వెళ్ళిపోతున్న సమయం లో తాను ఈ ప్రపంచంలో అడుగు పెట్టానని తెలిపారు. దూర ప్రాంతాల నుండి మే ఎండల మధ్య జరిగిన ఈ సమావేశం మలయ మారుత ఆహ్లాదాన్ని కలిగించింది. అద్భుత , అపూర్వ , అనిర్వచక , విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తలపెట్టిన నిర్వాహకులు ఉమా సంపత్ ల పై ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశంసలు కురిపించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**





చేర్యాల మండలంలోని నాగపురి, శభాష్ గూడెం, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో శనివారం ఆయా పాఠశాలల హెచ్ఎంలు, మండల ఎంఈఓ, ఉపాధ్యాయులతో కలిసి ముందస్తు బడిబాట కార్యక్రమా లను నిర్వహించగా, ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని ఉచిత సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. సుమారు పదిమంది ప్రవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థు లను వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి అంగీకరించారు. అనంతరం డిఇఓ ను సన్మానించిన జడ్పీహెచ్ఎస్ నాగపురి ఉపాధ్యాయ బృందం. ఈ కార్యక్రమం లో ఎంఈఓ కిష్టయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావు, పాఠశాలలో హెచ్ఎం లు ఎలుకట్టే ఐలయ్య, కిషన్, గిరి, పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# కబ్జాల కోరల నుండి ఖమ్మం ను కాపాడండి

## -ఆమ్ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డా.దిడ్డి సుధాకర్ డిమాండ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఆంధ్రోళ్ళ కబ్జాలు మూలంగానే ఖమ్మం లో భూగర్భ జలాలు అడుగంటి పోవడం వరదలు రావడం సంభవిస్తుందని కబ్జాలపై విచారణ జరిపి హైడ్రాతరహాచర్యలు తీసుకోవాలని ఆమ్ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డా.దిడ్డి సుదాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఖమ్మం లోని ఆఫ్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో స్వర్ణ సుబ్బారావు అద్యక్షతన జరిగిన ఈస్టుజోన్(వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లా) కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈసందర్భంగా డా.సుదాకర్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణం భూగర్భజలాలు ఆయువుపట్టు లాంటి లకారం చెరువును ఆంధ్రా నుండి వచ్చిన కొందరు వ్యక్తులు రిక్రియేషన్ పేరుతో చేరువును పూడ్చి వ్యాపారం చేయడం వలన ఖమ్మం పట్టణంలో భూగర్భజలాలు తగ్గి వేసవిలో నీటి ఎద్దడి వస్తుందని ఆయన విమర్శించారు.ఇక్కడ కొన్ని కమ్యూనిస్టు పార్టీలు కూడా ఈ పాపంలో భాగస్వామ్యం ఉందని ఆయన ఆరోపించారు.తెలంగాణా ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ ఇక్కడ ఆంధ్రా నాయకులకే అధికారం ఇచ్చి లకారం చెరువు చుట్టు ఉన్న భూములు కబ్జాకు తోడ్పడ్డారని ఫలితంగా లకారం చెరువు శిఖం భూమి నాళాలు కబ్జాకు గురైనందున గత ఏడాది వరదలు వచ్చి ఖమ్మం పట్టణంలోని కవిరాజ నగర్ తో సహా అనేక కాలనీలు రోడ్లు మునిగిపోయాయి జలమయం అయ్యాయని ఆయన అన్నారు.గోళ్ళపాడు చానలు పై పేదలు గుడిసెలు వేసుకుంటే వారిని నిర్దాక్షిణ్యంగా ఊరి బయటకు గెంటి వేసి గోళ్ళుపాడు ఛానల్ భూములు సైతం పెద్దలు కబ్జాలు చేసి షాపింగ్ మాల్స్ పెద్ద పెద్ద అపార్టుమెంట్లు కట్టుకున్నారని వీరిలో 70 శాతం ఆక్రమణదారులు ఆంధ్ర వలస వాదులేనని ఆయన దుయ్యబట్టారు.ఎన్నికలముందు కబ్జాలకు కారణం అయినవారిని శిక్షిస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నేతలు ఎన్నికల తర్వాత నోరుమెదపడంలేదని జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి ఖమ్మం కబ్జాల సంగతి తేల్చకపోవడం వలన ఖమ్మం పట్టణంలో వేసవిలో భూగర్భ జలాలు పడిపోయి నీటి ఎద్దడి వర్షాకాలంలో వరదల భయం ఖమ్మం కు కుత్రిమంగా సృష్టించబడ్డాయని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.తమ ఆమ్ఆద్మీ పార్టీ కలిసివచ్చే రాజకీయ పక్షాలను కలుపుకొని ఖమ్మం కబ్జాలను ఖాళీ చేయించేందుకు ప్రజలను సమీకరించి ఉద్యమం చేపడుతుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వేసవి తాపం పెరుగుతున్నందును నీటి ఎద్దడి రాకుండా గోదావరి కృష్ణాజలాల తో చెరువులు నింపాలని వడదెబ్బ వలన మృతి చెందిన వారికి ఎక్స్ గ్రేషియా పదిలక్షలు ప్రభుత్వం అందజేయాలని కోరారు.అదే విధంగా మే మాసంలో ప్రభుత్వం విద్యుత్ కోతలు లేకుండా చూడడం తోపాటు ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. మనుష్యులతో పాటు జంతువులు పక్షులు సంరక్షణ కు నీళ్ళు ఆహారం ఏర్పాటు చేయాలని మే31 జూన్ 1న నల్గొండలో జరిగే ఆఫ్ రాష్ట్ర స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు శిక్షణా తరగతులు జయప్రదం చేయాలన్నారు.ఈ సమావేశంలో తెలంగాణా ఆమ్ఆద్మీ పార్టీ ఇన్చార్జి డిల్లీ మాజీ శాసనసభ్యుడు దిలీప్ పాండే పాల్గొంటారని ఆయన తెలిపారు.జిల్లాల్లో ఆఫ్ సభ్యత్వ నమోదు తోపాటు స్థానిక సంస్థలలలో పోటీచేయు ఆమ్ఆద్మీ పార్టీ ప్రతినిదుల క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.సమావేశంకు ముందు పహల్గాం టెర్రరిస్టు దాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు.ఆఫ్ ఈస్టు జోన్ సమావేశంలో ఉమ్మడి వరంగల్ కు చెందిన శిర్పా కిరణ్ కుమార్ గోళ్ళ రామకృష్ణ ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన పసుమర్తి శ్రీనివాస్ గుత్తా నాగేశ్వరరావు స్వర్ణ సుబ్బారావు రాకేష్ రెడ్డి అజీమ్ బేగ్ సత్యనారాయణ రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# భూభారతి చట్టం అవగాహన సదస్సు..

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం,అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి బహదూరపల్లి మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో శనివారం భూభారతి చట్టం పై అవగాహన



సదస్సు ఘనంగా నిర్వహించారు,ముఖ్య అతిథిగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం రైతులకు అనుకూలంగా ఉంటుందన్నారు,ధరణి చట్టం రెవెన్యూ అధికారుల చేతులు కట్టేసినట్లు ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలులోకి తెచ్చినట్లు తెలిపారు,రికార్డులలో తప్పుల సవరణకు, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్,పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ,పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూభారతి తోడ్పడుతుందన్నారు,ధరణి చట్టంలో పరిస్కారం కానీ సమస్యలు భూభారతి చట్టంలో పరిస్కారం అవుతాయన్నారు ,ఇనాం చట్టం,భూదాన్ చట్టం,పిఓటి చట్టంలో చాలా సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామన్నారు,రెవెన్యూ లో సింగిల్ చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు, రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులతో చర్చించి ల్యాండ్ గ్రాఫర్స్ పై చట్టపరమైన చర్యలు రీసుకుంటామన్నారు,అంతకు ముందు దూలపల్లికి చెందిన ఓ మహిళ తమ భూమిని కాజేసి తమపై పోలీస్ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేయడంతో పరిశీలించి తగిన న్యాయం చేస్తామని కలెక్టర్ ఆమెకు హామీయిచ్చాడు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను కబ్జాచేసి కోట్లు వెనకేసుకున్నారని రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు సహకరిస్తున్నారని చర్యలు తీసుకోవాలంటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జేమ్స్,సాధుయాదవ్,సురేష్ తదితరులు అధికారులను నిలదీయడంతో సదస్సులో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది,పోలీసులు జోక్యం చేసుకొవడంతో సద్దుమణిగింది,1బి,పాస్ బుక్,పట్టా పాస్ బుక్ లలో అవకతవకలు ఉన్నాయని దరకాస్తూ చేసుకున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవ దంలేదని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు,ఈ కార్యక్రమంలో మేడ్చెల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,మాల్కాజిగిరి ఆర్డీఓ శ్యాం ప్రకాష్,దుండిగల్ తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్,పిఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి,మేడ్చల్ మార్కెటింగ్ చైర్మన్ నర్సింహులు యాదవ్,గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస రెడ్డి రైతులు పీసిరీ కృష్ణారెడ్డి,సురేష్,రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# దుండిగల్ లో నీటి సమస్య పరిష్కరించాలి..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి.దుండిగల్ గ్రామం లో వాటర్ ప్లాంట్ లో మున్సిపల్ వాటర్ మరియు బిల్డింగ్ నీ వాడుకుంటూ ప్రైవేట్ లాగే అధికంగా రుసుమును వసూల్ చెస్తున్నారని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమం లో మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కావాలి గణేష్ మాజీ కౌన్సిలర్ అమరం గోపాల్ రెడ్డి నాయకులు తురాయి పండుగౌడ్ దొంతి మహేష్ ముదిరాజ్ జక్కుల గోపాల్ యాదవ్ ఉప్పరి కృష్ణ ఇటూరి వేణుగోపాల్ వాపుల శ్రీనివాస్ తక్కడ క్రీష్ణ..


# నాంపల్లి మండలంలో ఉన్న వరిధాన్యం కొనుగోలు

**- కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి**

**- తాసిల్దార్ గూగులోత్ దేవ సింగ్**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండలంలోనీ నాలుగు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గట్లమల్లేపల్లిలో రైతు సమన్వయ సంఘం, పెద్దాపురంలో ఐకెపి సెంటర్, చిట్టెంపాడులో మండల్ పేడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో సన్నరకం దాన్యం కొనుగోలు కేంద్రం నాంపల్లి పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నట్లు నాంపల్లి తాసిల్దార్ గూగులోత్ దేవసింగ్ పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాలలో చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరిస్తూ ధాన్యం కొనుగోలు సాఫీగా జరుగుతుందన్నారు.అలాగే ప్రజాపాలన గ్రామ సభలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ప్రభుత్వం యాప్ లో లబ్ధిదారుల పేర్లు డేటా పంపిస్తున్నట్లు దాని ప్రకారం ప్రతి రేషన్ షాపుకు ఒక అధికారిని నియమించి ప్రతి గ్రామంలో ఇంటింటికి పంపించి రేషన్ కార్డులకు అర్హుల కాదా అని ఎంక్వయిరీ చేస్తున్నట్లు ఈ ప్రక్రియ గత వారం రోజుల నుంచి గ్రామాల్లో దిగ్విజయంగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. అనంతరం నిజమైన లబ్ధిదారుల వివరాలను ఆయా రేషన్ షాపులకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా ప్రజా పాలనలో దరఖాస్తు చేయనివారు. మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డులలో మార్పులు చేర్పులకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 24 న భూభారతి చట్టంపై మండల కేంద్రంలో మండల స్థాయి అవగాహన సదస్సుకు ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చండూర్ ఆర్డీవో శ్రీదేవి హాజరై విజయవంతంగా జరిగినట్లు తెలిపారు.ధరణిలో ఉన్న భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా సమస్యలు ఉన్నట్లయితే స్థానిక ఆర్డిఓ కి దరఖాస్తు పెట్టుకోవాలని సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు.



# బీసీలు అన్ని రంగాలలో ముందుండాలి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**



తెలంగాణతో పాటు దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలు అన్ని రంగాల్లో ముందుండాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుణగంటి చంద్రశేఖర్ గౌడ్, చుక్కల సత్యనారాయణ తెలిపారు. శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుండి నేటి వరకు బీసీలు అన్ని రంగాలలో అనిచి వేయబడ్డారని అన్నారు దేశాన్ని ఏలిన పాలకులు బీసీలను కేవలం రాజకీయ జెండాలు మోసే బోయిలుగా ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్ప ఎలాంటి సంక్షేమ పథకాలతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాధాన్యత కల్పించలేదని అని అన్నారు దీనికి కారణం పాలకులే తప్ప మరెవరు కాదని చెప్పారు.బీసీలలో ఎన్నో కులాలు ఉన్నప్పటికీ ఐక్యత లేకపోవడం మూలంగానే నేడు మనం వెనుకబడి పోతున్నామని అన్నారు బీసీల ఐక్యత కోసం ఇప్పటివరకు ఎన్నో సంఘాలు ఆవిర్భవించినా నేటి వరకు కేవలం పత్రికా ప్రకటనలు ధర్నాలు జై కొట్టిన వారే తప్ప బీసీల హక్కుల కోసం లోతుగా వెళ్లి పోరాటం చేసిన వారే లేరని అని తెలిపారు గ్రామ మండల రాజకీయాల్లో బీసీలు ఆర్థికంగా ఎదిగి స్థానిక సంస్థల తో పాటు అన్ని రంగాలలో పోటీచేసి మన సత్తా నిరూపించుకోవాలని వారు చెప్పారు. ఎన్నికల్లో బీసీల ఓటింగ్ శాతం ఎక్కువగా ఉన్నప్పుతికి కేవలం తక్కువ శాతం ఉన్న అగ్రవర్ణాల వారే తమపై పెత్తనం చెలాయిస్తున్నారని చెప్పారు గ్రామాలలో బీసీలపై దాడులు చేస్తున్న ఈనాటికి పాలకులు స్పందించలేదని అన్నారు బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో కులపరమైన రక్షణ కల్పించాలని అని కోరారు. రాష్ట్రంలో కొండ లక్ష్మణ్, ప్ బాపూజీ, గౌతు లచ్చన్న, బొజ్జ నరసింహులు తదితర నాయకుల మూలంగానే 1966 లో కాసుబ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వం బీసీలకు 20% విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించింది కానీ ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో అనంతరామన్ కమిషన్ మురళీధర్ రావు కమిషన్ నివేదిక బీసీల అభివృద్ధికి తోడ్పాడ్డా యని ఆయన అన్నారు రాజకీయ రంగంలో చూసుకుంటే 1980లో టి అంజయ్య ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించి0దని అన్నారు 1986లో ఎన్టీఆర్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 20% రిజర్వేషన్లు అమలు చేశారని అన్నారు దేశంలో 1993లో 73 74 రాజ్యాంగ సవరణ ద్వారా పీవీ నరసింహారావు ప్రభుత్వం బీసీలకు 33% రిజర్వేషన్ కల్పించింది చెప్పారు ఉద్యోగాల్లో మాదిరిగానే స్థానిక సంస్థల్లో మొత్తం త్ 50 శాతానికి మించరాదని డాక్టర్ కృష్ణమూర్తి సుప్రీంకోర్టులో 2010లో తీర్పు ఇచ్చిందని అన్నారు ఈ తీర్పు యావత్ బి సమాజానికి శాపంగా మారిందని ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం 23 శాతం రిజర్వేషన్ మాత్రమే కల్పిస్తున్నారు. బీసీల హక్కుల సాధన కోసమే కటకం నరసింహారావు ఆధ్వర్యంలో మన ఆలోచన సాధన సమితి స్థాపించారని వారన్నారు. మేధావులు బీసీలు అందరూ యువకులు యువకులు, విద్యార్థులు కలిసి రావాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య,బీసీ సంఘం జిల్లా నాయకులు చేను శ్రీనివాస్, గిలకత్తుల రాము గౌడ్, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, దేవులపల్లి గణేష్, మెతుకు నరసింహ, పాశం సత్యనారాయణ, చింతకాయల సుధాకర్, లోడే సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేద పండితుల సమక్షంలో రుద్ర శత చండీయాగం ప్రారంభం



**చేర్యాల, అక్షిత ప్రతినిధి :**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని శ్రీ భవాని రుద్రేశ్వర స్వామి ఆలయంలో శనివారం భైరవభట్ల చక్రధర్, నాగిళ్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శత చండి మహా యాగంలో మొదటిరోజు వైదిక నిర్వహణ- వేద పండితులు భైరవభట్ల మృత్యుంజయ శర్మ, కొడకండ్ల రాధాకృష్ణ శర్మ, నాగిళ్ల రామకృష్ణ మరియు వేద పండితుల సమక్షంలో మంగళ వాయిద్యం, గురు వందనం, గణపతి- గౌరీ పూజ, పుణ్య వాచనం, గణపతి హెూమం, ప్రదోష పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆరని మదనం తొ అగ్నిని సృష్టించి హెూమ కుండ వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తోకల ఉమారాణి, యాదయ్య సార్, రఘువీర్, టీవీ నారాయణ, రామ్ రెడ్డి, మాధవ రెడ్డి, విశ్వేశ్వర్, బాలరాజు, శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, కిష్టయ్య, ఆగయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన 2000 వేల మంది భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని అందించారు.

# భూ భారతి.. సమగ్ర చట్టం...!

## ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





జనగామ పట్టణం లోని గాయత్రి గార్డెన్ లో భూ భారతి చట్టం పైన రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సు కు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ను ప్రారంభించారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం మీద రెవెన్యూ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత కొందరు రైతులు తమ సమస్య ల పరిష్కారం గురించి కలెక్టర్ ని అడగగా..

భూ భారతి ద్వారా.. వారి వారి సమస్య లను ఎలా పరిష్కరించ వచ్చో కలెక్టర్ వివరించారు. సందేహాల నివృత్తి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం సమగ్ర చట్టమన్నారు.. దీని పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ధరణి చట్టం లో అప్పీల్ వ్యవస్థ లేదని.. కోర్ట్ లను ఆశ్రయించాల్సి వచ్చేదని.. కానీ భూ భారతి చట్టం లో ఉన్న అప్పీల్ వ్యవస్థ ద్వారా దాదాపు జిల్లా పరిధిలో నే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ధరణి లో ప్రతీ దరఖాస్తు కలెక్టర్ ల వద్దకే వచ్చేదని...కానీ భూభారతి ద్వారా తహసీల్దార్, ఆర్డీఓ వద్దే సమస్య లకు పరిష్కారం దొరుకుతుందన్నారు. మే చివరి లోగ... ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి.. భూ సమస్య లపై ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరిస్తరన్నారు. స్వీకరణ అనంతరం విచారణ జరిపి.. భూ భారతి ద్వారా అట్టి సమస్య లను పరిష్కరిస్తారన్నారు. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ భూముల విచారణ కి సంబందించి..రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్ లో.. ఆ భూమి వారికి ఎలా వచ్చిందో సంబంధిత వివరాలు,సర్వే మ్యాప్ పొందు పరచడం జరుగుతుందన్నారు. తద్వార భవిష్యత్ లో ఎలాంటి సమస్య లు రావన్నారు. పాస్ బుక్ లో కూడా మ్యాప్ ఉంటుందని ... దీని ద్వారా భవిష్యత్ లో ఆ భూమి ని కొనాలన్న.. అమ్మాలన్న చాలా సులభమన్నారు. త్వరలో..గ్రామ పరిపాలన అధికారి గ్రామాలలో అందుబాటులో ఉంటారని... వారి ద్వారా ప్రతీ భూ సమస్య తమ దృష్టి కి వస్తాయన్నారు ..ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కూడా రెవెన్యూ రికార్డ్ లను భద్ర పరుస్తాన్నారు. తెల్ల కాగీతం మీద భూమి కొని .. రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న.. సాద బైనామా దరఖాస్తు లకు భూ భారతి ద్వారా ఉపశమనం కలుగుతుందన్నారు. వ్యవసాయేతర భూములకు ప్రాపర్టీ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు దీని వల్ల వారు లోన్ పొందడం, మరెన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఈ సదస్సు లో ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

# పహాల్గాంలో ముష్కరుల దాడిని ఒక సామాజిక వర్గానికి మతానికి ఆపాదించటం సరికాదు

## -అమాయక ముస్లిం మైనారిటీలను టార్గెట్ చేయడం దాడులకు పాల్పడటం, హింసించడం తగదు

## -సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి న్యాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పహల్గాం లో ముష్కరుల దాడిని కుల మతాలకు రాజకీయాలకు



అతీతంగా ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నా కొందరు ఇస్లాంను ముస్లిం లను టార్గెట్ చేయడం దారుణమని సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి న్యాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ అన్నారు. ఇలాంటి వైఖరి తీవ్రవాద ఉగ్రవాద మతోన్మాద లక్షణాల తో సమానం. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో కొన్ని బీజేపీ పాలిత ప్రాంతాల్లో పేర్లు మతం అడిగి ముస్లిం మైనార్టీలు ఐతే హింసించడం ఊరు ఖాళీ చేసి వెళ్ళిపోమనడం చాలా ఘోరం అని వారి పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రధాన మంత్రి మోడీ పరిస్థితులు చేయి దాటక ముందే కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ కా సాత్ సబ్ కా వికాస్ మరియు విశ్వాస్ అనే నినాదాన్ని చేతల్లో అమలు చేసి చూపాలని అడ్వకేట్ సాదిక్ షేక్ కోరారు. జైపూర్ నుండి ముంబై వెళుతున్న ట్రైన్ లో జూలై 31 2023 ఉదయం తెల్లవారుఝామున 5 గంటలకు ఆర్ పి ఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ తీకారాం మీనా మతం అడుగుతూ ముస్లిం లు అని గడ్డం టోపీ ఉన్న నలుగురు అమాయకులను నిర్ధక్షణ్యం గా తుపాకీ తో కాల్చి చంపిన ఘటన ను గుర్తు చేశారు. జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లా పహల్గాం లోని బైసరన్ వ్యాలీ లో ఏప్రిల్ 22 న తీవ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది, 20 మంది తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న విషయం మనందరికీ తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రా తెలంగాణ లోనే కాక యావత్ భారతదేశం లో శాంతియుత నిరసనలు తెలపడం టెర్రరిజం ముర్దాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ హిందూస్తాన్ జిందాబాద్ అనే నినాదాలు ఇవ్వటం జరిగింది. దోషులను కఠినంగా శిక్షించాలని గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తూ బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రతి ఒక్కరు కుల మత రాజకీయాలకు అతీతంగా డిమాండ్ చేస్తూ నిరసనలు చేయడం జరిగింది అని సాదిక్ షేక్ పేర్కొన్నారు. పహల్గాం లో టూరిస్ట్ గైడ్ లు గుర్రాలు నడిపించే వారు లోకల్ కాశ్మీరీ ముస్లిం లు ముష్కరులు చేస్తున్న దాడి నుండి ఎందరో పర్యాటకులను కాపాడి సహకరించిన విషయం మరిచిపోవద్దని వారు కూడా ముస్లిం లేనని గుర్తు చేశారు. ఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్న దాడి లో పాల్గొన్న ఉగ్రవాదులను పట్టుకోవడం లో కానీ తీవ్రవాద సంస్థను నేటి వరకు కేంద్ర హోం శాఖ గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. పహల్గాం ఘటన నేపథ్యం లో పాకిస్తాన్ తో ఎటువంటి సంబంధాలు కొనసాగించరాదని భారత విదేశాంగ శాఖ తీసుకున్న నిర్ణయాలను స్వాతిస్తూ ఇవి కేవలం రాజకీయ మీడియా వ్యాఖ్యలుగా కాకుండా పూర్తి స్థాయి లో తీవ్రవాదం ను తీవ్రవాదులను భారతదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం కూడా చేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సాదిక్ షేక్ డిమాండ్ చేశారు. బీజేపీ అధికారం లోకి వచ్చిన తరువాత ఆర్టికల్ 370 తొలగించడం ద్వారా ఎన్నో అద్భుతాలు జరుగుతాయి అని వాగ్దానాలు చేసిన మోడీ బీజేపీ ప్రభుత్వం కనీసం సరైన నిఘా ఏర్పాటు చేసిన పహల్గాం లో అమాయకుల ప్రాణాలు పోయేవి కాదని ఈ ఘటన వెనుక కేంద్ర నిఘా వ్యవస్థల వైఫల్యం ఉందని న్యాయవాది సాదిక్ షేక్ పేర్కొన్నారు. బిజేపి అధికారం లో వచ్చిన తరువాత ఎన్నో ఘటనలు జరిగాయని అందులో ఉరి మరియు పఠాన్ కోట్ ఘటనలను గుర్తు చేశారు. తీవ్రవాదానికి మరియు ఉగ్రవాదానికి ప్రత్యేక కులం మతం అంటూ ఉండవని ముఖ్యంగా పాకిస్తాన్ తీవ్రవాదులు ఎప్పుడూ భారతదేశం లో ఉన్న హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీయాలని కుట్రలు పన్నుతూ ఉంటారు అందులో భాగంగానే పహల్గాం లో చేసిన దాడి విషయం లో మతం అడిగి కాల్చడం జరిగింది అనేది ప్రతి ఒక్కరు గ్రహించాలని సాదిక్ షేక్ కోరారు. బిజేపి పాలిస్తున్న కొన్ని ప్రాంతాల్లో నిరుపేద అమాయక ముస్లిం మైనారిటీలను పేర్లు అడుగుతూ వారు ముస్లిం లు అయితే ఊరు ఖాళీ చేసి వెళ్ళిపోవాలని బెదిరించడం దాడులు చేయడం పై కూడా కేంద్ర హోం శాఖ ప్రత్యేక నిఘా పెట్టాలని మోడీ అమిత్ షా గారు ఇటువంటి మతోన్మాద ప్రవృత్తి కలిగిన వారిని కఠినంగా శిక్షించాలని సాదిక్ షేక్ కోరారు. సామాజిక మాధ్యమాల్లో యువతి యువకులు చాలా బాధ్యత గా మసులుకోవాలనీ ఇది అంతర్జాతీయ విషయం మన దేశ భద్రతకు సంబంధించిన అంశం కాబట్టి ఎవ్వరు కూడా తొందరపడి ఎటువంటి వీడియోలు ఫోటోలు వ్యాఖ్యలు వైరల్ చేయరాదని కోరారు. ఒకటికి పది సార్లు సరిచూసుకుని ఫేక్ కాకుండా హింసను ప్రేరేపించే లా కాకుండా చూసుకోవాలని సమాజం లో బాధ్యతకలిగిన పౌరులు గా నడవాలని లౌకికవాదం భిన్నత్వం ఏకత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొందరు బీజేపీ నాయకులు కాషాయ సంఘాల వారు ఒక సామాజిక వర్గానికి చెందిన వారిని టార్గెట్ చేస్తూ రాజకీయాలు చేయడం హింసను ప్రేరేపించడం కూడా ఉన్మాద మతోన్మాద చర్యే అని దీని ద్వారా పాకిస్తానీ ఉగ్రవాదుల కుట్ర ఫలించినట్టే అవుతుంది అనేది గ్రహించాలని ఇటువంటి క్రూరమైన అమానవీయ వైఖరిని ఎవరు అవలంబించరాదని ముఖ్యంగా యువత దూరంగా ఉండాలని చేతులు జోడించి అడ్వకేట్ సాదిక్ షేక్ వేడుకున్నారు.

# వరంగల్ ఆయుర్వేద దవాఖాన లో వైద్యం మందగించింది చికిత్స చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ లో ఉన్న అనంతలక్ష్మి ఆయుర్వేద దవాఖాన గత 8 మాసాలుగా సరైన వైద్యం లేక మందులు ఇవ్వలేక నామమాత్రంగా నడుస్తున్నది తమకు నిధులు లేవని ప్రభుత్వం నుండి మందులు అందడం లేదని వైద్య సిబ్బందిని నియమించడం లేదని దవాఖాన సూపరింటెండెంట్




చెబుతున్నారు మందులు అందించకుండా వైద్యులను నియమించకుండా మరి ఈ వైద్యం ఎలా కొనసాగిస్తున్నారో ప్రభుత్వం దవాఖాన నిర్వాహకులు తేల్చాలి. భారతీయ ప్రాచీన వైద్యం ఆయుర్వేదమని ఇంగ్లీష్ అనే అల్లోపతి వైద్యం మీద నమ్మకం లేక ఆయుర్వేదం కోసం గ్రామాల నుంచి వస్తున్న పేద వైద్యులకు గత ఆరు ఏడు మాసాలుగా వరంగల్లో ఉన్న ఆయుర్వేద దవఖాన వైద్యం గాని మందులు గాని పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోతున్నది ఐదు రకాల మందులు రాస్తే అందులో ఒక రకం కూడా ఉండడం లేదు వివిధ రకాల వైద్యాలకు ఒకటి లేదా ఇద్దరు వైద్యులే దవాఖాన మొత్తం నడిపిస్తున్నారు ఈ విషయం పట్ల రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర వైద్యశాఖ చర్యలు చేపట్టి పూర్తిస్థాయిలో వైద్యులను నియమించి మందులు అందించి పూర్తిస్థాయి వైద్యం నిర్వహించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కానీ ప్రభుత్వంలో ఉన్న వైద్యులు అల్లోపతి నేచురోపతి ఆయుర్వేదం ఆయుష్ ఏ వైద్యం చూసుకున్న వైద్యులు ప్రైవేట్ వైపే మొగుచూపుతూ పరీక్షలు అవసరం ఉన్నా లేకున్నా బయటకు మందులు రాసుడు బయట వారు ఇచ్చే పర్సంటేజీలకే మొగ్గుచూపుతూ పేద రోగుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారు ఈ విషయాల పట్ల ప్రభుత్వం జవాబుదారీ తరంగా వ్యవహరించి దవాఖానాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకొచ్చి సక్రమంగా పనిచేసేలా పేద రోగులకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని పన్నులు కడుతున్న ప్రజలు కోరుకుంటున్నారు వైద్యులు ఇప్పటికైనా తమ సేవలు మానవతా దృక్పథ్యంలో నిర్వహించాలని కోరుకుంటున్నారు.

# కొండాపూర్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,కార్పొరేటర్‌లు





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని కేమెల్ లేఔట్, మాధవి హిల్స్, గోల్డెన్ తులిప్, పార్క్ ఎవెన్యూ, మార్తాండ్ నగర్, హనీఫ్ కాలనీ, ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ కాలనీలలో నూతన సి.సి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శంకుస్థాపన చేశారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని హనీఫ్ కాలనీలో 30 లక్షలు రూపాయల అంచనా వ్యయంతోను, మాధవి హిల్స్ కాలనీలో 42 లక్షలు రూపాయల అంచనా వ్యయంతోను, మార్తాండ్ నగర్ కాలనీలో 34 లక్షలు రూపాయల అంచనా వ్యయంతోను, గోల్డెన్ తులిప్ కాలనీలో 51 లక్షలు రూపాయల అంచనా వ్యయంతోను, కేమల్ లేఅవుట్ కాలనీలో 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతోను, ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ కాలనీలో 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతోను, రాజరాజేశ్వరి నగర్ పార్క్ ఎవెన్యూ కాలనీలో 51 లక్ష రూపాయలు అంచనా వ్యయంతోను మొత్తంగా రెండు కోట్ల డెభై ఐదు లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పిఏసీ చైర్మన్, శాసనసభ్యులు శ్రీ అరేకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , స్థానిక నాయకులు, ఆయా కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలసి శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్, సీనియర్ నాయకులు కొసరాజు లక్ష్మణ్, రిటైర్డ్ జడ్జి గోవింద్ రాజు, రేవతి, షేక్ చాంద్ పాషా, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పెరుక రమేష్ పటేల్, కరీం లాలా, ఇమామ్, మంగళరావు తిరుపతి పటేల్, శ్రీనివాస్ చౌదరి, రజనికాంత్, కాశెట్టి అంజి, కొండల విద్యాసాగర్ రెడ్డి, ఎస్వీయన్ రాజు, విజయ్ శర్మ, గణపతి, తిరుపతి యాదవ్, గడ్డం ప్రశాంత్, సంజీవ, అభి అక్షయ్, అబ్దుల్ వసీం, కేత్, ముక్తార్, సమద్, జలీల్, మొహ్మద్ అలీ, ప్రవీణ్, నవీన్, గిరిధర్, అమర్నాథ్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 25 అంబాసిడర్ కార్ల తో కేసీఆర్ ని గుర్తు చేస్తూ ర్యాలీ తీసిన మారబోయిన రవి యాదవ్..

**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్సీకవిత**



**శేరిలింగంపల్లి**

: గ్రేటర్ హైదరాబాద్ బిఆరెస్ పార్టీ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవియాదవ్ ఆధ్వర్యంలో 25 అంబాసిడర్ కార్లను గులాబీ రంగులద్ది శేరిలింగంపల్లి నియోజకవర్గం, కొండాపూర్ డివిజన్ మసీద్ బండ లోని రవి యాదవ్ పార్టీ ఆఫీస్ నుండి ర్యాలీ గా వెళ్లి ఎమ్మెల్సీ కవిత ను కలిసి పుష్పగుచం అందజేసి ఆదివారం జరగబోయే రజతోత్సవాన్ని విజవంతం చేయడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశామని తెలుపుతూ సంఘీభావం తెలిపి కలిశారు. ఎమ్మెల్సీ కవిత 25 అంబాసిడర్ కార్ల ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈసారి వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వం అని, ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురికావద్దని, మీకు ఎల్లప్పుడూ టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటదని తెలిపారు. నేడు జరిగే 25 వ రజోత్సవం చలో వరంగల్ సభ కు టిఆర్ఎస్ నాయకులు నేతలు వీర మహిళలు అందరూ కలిసి సభను విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, శ్రీకాంత్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, శ్రీశైలం, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీను, కొండకల్ శ్రీనివాస్ గౌడ్, చారి, మున్నా, దివ్య, నిరూప కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్ పోస్టర్ల తొలగింపుపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం..




**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో "ఛలో వరంగల్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను అధికారులు తొలగించిన ఘటనపై బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూద్దిమెట్ల సోమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో గాజులరామారం మరియు కుత్బుల్లాపూర్ సర్కిల్‌లకు చెందిన డివిజన్ అధ్యక్షులు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, గులాబీ పార్టీకి ప్రజల్లో ఉన్న మద్దతును చూసి కాంగ్రెస్ ప్రభుత్వం అసహనం చెందుతోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజల్లో బిఆర్ఎస్ పై పెరుగుతున్న నమ్మకాన్ని జీర్ణించుకోలేక, రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా బీఆర్ఎస్ పోస్టర్లు, ఫ్లెక్సీలను తొలగించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరంగా ఇది తగదు అని, ఇటువంటి చర్యలు రాష్ట్రంలో అధికార యంత్రాంగం తాలూకు పక్షపాత ధోరణిని బయటపెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్ మరియు గాజులరామారం మునిసిపల్ కమిషనర్లను కలిసి వినతిపత్రం అందజేసి. ఫ్లెక్సీలు తొలగించడాన్ని తక్షణమే ఆపాలని, ఈ విధమైన కక్షపూరిత చర్యలకు పాల్పడవద్దని వారు మునిసిపల్ అధికారులకు విజ్ఞప్తి చేసారు, లేనిపక్షంలో బిఆర్ఎస్ ప్రజా ఆందోళనలను మరింత తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, అడ్వకేట్ కమలాకర్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, నదీమ్ రాయ్, ఫిరోజ్, నరేందర్ రెడ్డి, బ్రహ్మానంద చారి, బసవేశ్వర్, జయకృష్ణ, యేసు, ఇస్మాయిల్, చిన్నా చౌదరి, మహేష్, రమ్మీ, శివ నాయక్, జునైద్, ప్రసాద్, ఆసిఫ్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు...



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాస్టర్లు అజయ్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

చారిటీ ఫౌండర్ డైరెక్టర్ తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు ఇరుగు సంసోను బిషప్ రెవరెండ్ బాకీ జోసెఫ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. తాటిపాముల గ్రామానికి చెందిన రెవరెండ్ బిషప్ బాకీ పరంజ్యోతి కుమార్తె ఎలిజిబిత్ రాణి తో వరుడు దేవేందర్ కు తాటిపాముల గ్రామము తన సొంత గృహంలోలో నిశ్చితార్థ మహోత్సవం స్థానిక సంఘ కాపరి రెవరెండ్ బిషప్ వేర్పుల సాల్మన్ రాజ్ అధ్యక్షతన ఘనంగా జరిగించారు దేవుని వాక్యము ఒకరిని ఒకరు ప్రేమ కలిగి ఎలా ఉండాలో ఎలా జీవించాలో ఎలా లోబడాలో ఒకరిపట్ల ఒకరు ఎలా గౌరవం మర్యాదలతో ఉండాలో బోధించిరి స్థానిక సంఘ కాపరి బిషప్ సాల్మన్ రాజు ప్రమాణాలు చేయించి నిశ్చితార్థానికి ప్రేమకు గుర్తుగా ఉంగరాలు మార్పించగా రెవరెండ్ బాకీ జోసఫ్ గారు ప్రార్థించిరి ఈ కార్యక్రమంలో పాస్టర్లు పానుగంటి జాన్సన్ జాన్ బాబు, నల్గొండ జాన్ పాల్, దేవరుప్పుల సునీత లాయర్లు బంధుమిత్రులు అనేకులు వధూవరులను ఆశీర్వదించారు.



# నూతన గృహప్రవేశం హాజరైన మండల నాయకులు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

జనగాం జిల్లా కొడకండ్ల మండల పరిధిలో మొండ్రయి కిష్టా నాయక్ తండా గ్రామానికి చెందిన కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరవతూ సురేష్ నాయక్ - రోజా నూతన గృహ ప్రవేశా నాకు హాజరైన తిరుమలగిరి మండల పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరవతు జుమ్మీలాల్ నాయక్, తిరుమణి యాదగిరి, మాజి కౌన్సిలర్ గుగులోతూ భాస్కర్ నాయక్, వీరు నాయక్, దుప్పల్లి అబ్బాస్, బానోతు రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలేశ్వర క్షేత్రాన్ని దర్శించుకున్న యలమంచి టీమ్ సభ్యులు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

జ్యోతిర్లింగ స్వరూపుడైన పరమశివుని అనుగ్రహంతో కె.వి.రావు, యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీమ్ సభ్యులు వినోద్, మధు, వంశీ, ప్రణీత్, ప్రవీణ్, నాగసాయి, అభిజీత్, కమలాకర్, చిన్న, నాగాచారి, వినోద్ లతో కలిసి అరుణాచల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నట్లు యలమంచి ఉదయ్ కిరణ్ తెలిపాడు. ఈ సందర్భంలో ప్రత్యేక పూజ నిర్వహించి, ఆలయ ప్రధాన అర్చకుల ఆశీర్వాదాలు తీసుకోవటము జరిగిందనీ, భోళా శంకరుని దర్శించి, సమస్త జనుల శ్రేయస్సు కోసం స్వామి వారిని ప్రార్థించి, ఆయన ఆశీర్వాదాలు కోరుకున్నామని అయన ఈ సందర్భంగా తేలిపారు.

# అంగన్వాడీ కేంద్రాలు అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శనివారం నర్సంపేట మండలంలోని కమలాపురం, దాసరిపల్లి, ఖనాపురం మండలంలోని అంగన్వాడి సెంటర్ల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో అంగన్వాడి సెంటర్ల లలో చేపట్టిన అభివృద్ధి పనులైన మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా 15 అంగన్వాడీ సెంటర్లలో మరమత్తులు, 120 అంగన్వాడి సెంటర్లలో మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణ పరిశీలించిఅంగన్వాడీ టీచర్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్శనలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా సంక్షేమ అధికారిబి రాజమణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ జాతరకు ఉప్పెనల కదులుదాం

## ఓరుగల్లు రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

**కోదాడ అక్షిత ప్రతినిధి**





ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పది సంవత్సరాల కాలంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలిచిందని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ స్పష్టం చేశారు శనివారం ఆయన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా రుణమాఫీ తదితర పథకాలను అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారునాడు అధికార పార్టీగా రాష్ట్రాన్ని పదేండ్ల పాటు సుభిక్షంగా, పాలించి, నేడు ప్రతిపక్ష పార్టీగా 16 నెలలుగా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసంఅధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూ తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే , శ్వాసగా కేసీఆర్ నాయకత్వాన రజతోత్సవం జరుపుకొంటున్న వేళ చరిత్రాత్మకమైన భారీ బహిరంగసభకు భారీగా తరలిరావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు, 16 నెలల కాలంలో రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి మంత్రులతో సహా నేతలందరూ రాష్ట్రాన్ని ఎక్కడికక్కడికి దోచుకుంటున్నారని ఈ ప్రజా కంటక పాలనపై ఉద్యమనేత కేసిఆర్ సభలో ఏం దిశా నిర్దేశం ఇస్తారో తెలుసుకునేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.... రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా వరంగల్ లో జరగనున్న రజోత్సవ సభకు తరలివచ్చేందుకు సన్నద్ధమవుతున్నారని పేర్కొన్నారు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా కంటక కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు విరక్తితో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో బొంకిన కల్లబొల్లి హామీలను నమ్మి. గెలిపించామని ప్రజలు అర్థం చేసుకున్నారని.. ఇప్పుడు టిఆర్ఎస్ ను ఎప్పుడూ అధికారంలోకి తీసుకురావాలా అని ఎదురుచూ స్తున్నారని పేర్కొన్నారు..... ఇంత తక్కువ కాలంలో చీత్కరించబడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.. నియోజకవర్గ నుంచి మూడు వేల మంది పార్టీ శ్రేణులు ఓరుగల్లు సభకు తరలి వెళ్తారు అన్నారు కాగా తొలుత మాజీ కౌన్సిలర్ మేదర లలితతో పాటు పలువురు మహిళలు సభకు హాజరు కావాలని పట్టణంలోని మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానించారు ఈ విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు పైడిమర్రి సత్యబాబు, ఏలూరి వెంకటేశ్వరరావు, అరె లింగారెడ్డి, పట్టణ అధ్యక్షులు నయీమ్ అల్వాల వెంకట్, మేదర లలిత, చింతల నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్ బాబు, సుంకర అభి నాయుడు, సంగిశెట్టి గోపాల్, ఉపేందర్ గౌడ్, తాజ్, ఉపేందర్ యాదవ్, తుపాకుల భాస్కర్, బొజ్జ గోపి, కాసాని మల్లయ్య గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సిసి ఫైరింగ్ చాంపియన్షిప్‌లో మొదటి దశలో సెలెక్ట్ అయిన దరిపల్లి విద్యార్థి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం జింకల తండ లో ఎన్సిసి 11(టి) బెటాలియన్ ఖమ్మం సీవో కల్నల్ సంజయ్ కుమార్ భద్ర సార్ ఏవో కల్నల్ నవీన్ యాదవ్ సార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐడిఎస్ఎస్సి ఇంటర్ డిటి.ఈ సర్వీస్ షూటింగ్ చాంపియన్షిప్ మొదటి దశ రెండు రోజుల ఫైరింగ్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఫైరింగ్ రేంజ్ లో దరిపల్లి విద్యాసంస్థల విద్యార్థి పి మణిదీప్ మంచి ప్రతిభను చాటారు. ఈ ఫైరింగ్ లో వివిధ కళాశాల నుంచి ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు హాజరై తమ ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ ట్రైనింగ్ ఐ.డి.ఎస్.ఎస్.సి ఇంటర్ డి.టి.ఈ సర్వీస్ షూటింగ్ చాంపియన్షిప్ నందు సీవో కల్నల్ సంజయ్ కుమార్ భద్ర ఏవో కల్నల్ నవీన్ యాదవ్ సార్ అన్ని విధాలుగా ఉత్తమ శిక్షణను ఎన్సీసీ విద్యార్థిని విద్యార్థులకు నేర్పించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఫైరింగ్ లో మొదటి దశలో సెలెక్ట్ అయిన దరిపల్లి ఎన్సిసి విద్యార్థి పి మణిదీప్ ను అభినందించారు. ఎన్సిసి విభాగాన్ని డేర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయటం శుభపరిణామమని ఎన్సిసిలో మంచిగా తర్ఫీదు పొంది డేర్ కళాశాల విద్యార్థి టీ మణిదీప్ మంచి సత్తా చాటి కళాశాలకు మంచి పేరు తీసుకొని వచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థి టీ మణిదీప్ ను అభినందించడమే కాకుండా కళాశాల రోల్ ఆఫ్ హానర్ నందు మణిదీప్ పేరు శాశ్వతంగా లిఖించబడుతదని తెలిపారు. ఢిల్లీ ట్రైనింగ్ క్యాంప్ కోసము కష్టపడుతున్నానని ఈ సందర్భంగా మణిదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి 11(టి) బెటాలియన్ ఖమ్మం సీవో కల్నల్ సంజయ్ కుమార్ భద్ర ఏవో కల్నల్ నవీన్ యాదవ్ దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఎన్సిసి కోఆర్డినేటర్ శిరీష అకడమిక్ ఇంచార్జ్ శిరీష, నవీన్ కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్ బాబూలాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

